


# 'గ్రేటర్' అంచనాల బడ్జెట్ రూ.4047.12 కోట్లు

**ప్రాధాన్యత మేరకు కేటాయింపులు -స్వపక్ష, విపక్షాల వాదోపవాదాల నడుమ బడ్జెట్ ఆమోదం**

**ఆమోదం -కార్పోరేటర్లకు గౌరవ వేతనం పెంచాలి : బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు**



## తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో

# వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ కమిటీల డిజిటలైజేషన్‌పై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీసీ రోడ్డు అగ్నికుల క్షత్రియ కళ్యాణమండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గాజువాక నియోజకవర్గంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు, సచివాలయ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలు ఫిబ్రవరి 18 కల్లా పూర్తి చేయాలని, పూర్తి చేసిన కమిటీలు డిజిటలైజేషన్ చెయ్యడం ద్వారా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పార్టీ కార్యకర్త వివరాలు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దగ్గర ఉంటుందని అలానే ప్రతి ఒక్కరికి కూడా పార్టీ గుర్తింపు కార్డు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి చందు, మార్టుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, రాజన వెంకటరావు, కోమటి శ్రీనివాస రావు, అచ్చం నాయుడు, ఎస్.ఎం.డీ గౌస్, గొందేసి వెంకటరమణ రెడ్డి, మంగరాజు, కోవిరి బాపనయ్య, మద్ది అప్పలరాజు, మడిష అప్పలరాజు, దామోదర్, ధర్మాల శ్రీను, పెద్దిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, బోగాది సన్యాసిరావు, కొణతాల 8వ పేజీలో

# ఉల్లాస్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## మహిళలతో ముఖాముఖి..



(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

నక్కపల్లి పట్నంలోని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆకస్మికంగా ఉల్లాస్ (అక్షర ఆంధ్రా కార్యక్రమం) నక్కపల్లి కారం మిల్లు వీధిలో ఉన్న సెంటర్ ను బుధవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సెంటర్లో ఉన్న పలు వృద్ధులు, మహిళలతో కొంతసేపు ముఖాముఖిగా మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నేరుగా సెంటర్ కు వచ్చి మా మధ్యన కూర్చొని మాతో మాట్లాడటం మర్చిపోలేని సంఘటనని ఉల్లాస్ కేంద్రంలో ఉన్న మహిళలు ఆమెతో అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో కనీస విషయాలు తెలుసుకునేందుకు చదువు అవసరం అని, అలా చదువుకోవడం వల్ల బయటికి వెళ్ళేటప్పుడు ఎటువంటి ఇబ్బందులకు గురుకామని సూచించారు. చదువు కోవడం వలన కూడిక, తీసివేతలు, బస్సు పేర్లు చదువుకునే అవకాశం 8వ పేజీలో

# సీ ఫుడ్స్ ఎగుమతికి మరింత అవకాశం

## ఎస్ఇఏ అధ్యక్షులు జి.పవన్ కుమార్



విశాఖపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

భారతదేశ సముద్ర ఆహార యుగుమతి రంగానికి సకాలంలో ఉపశమనం కలిగించే విధంగా చర్యలు తీసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి సీ ఫుడ్స్ ఎగుమతిదారుల సంఘం ఆఫ్ ఇండియా తరపున ఆ సంస్థ దేశ అధ్యక్షుడు పవన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ కుమార్, సీ ఫుడ్స్ కార్యదర్శి దిలీప్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ యూరోపియన్ యూనియన్ వాణిద్య ఒప్పందం తోపాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలు తో ఇటీవల కుదిరిన వాణిజ్య అవగాహన ఫలితంగా భారత సముద్ర ఆహారంపై విధించిన దిగుమతి శుంగాలు గణనీయంగా తగ్గించారని జరిపారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు భారతీయ సముద్ర ఆహారానికి పెద్ద మార్కెట్ గా కొనసాగుతుందని 2024-25 ఏడాదికి ఎగుమతులు విలువ సుమారు 2.78 బిలియన్లు గా ఉందని తెలిపారు. ఆగస్టు 2025 నుంచి 50% వరకు సుంకాలు విధించడంతో ఎగుమతులు తీవ్రంగా తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ నవంబర్ కాలంలో ఈ విలువ పరంగా సుమారు 6.3 శాతం పరిణామ పరంగా తగ్గుదల నమోదు అయిందని చెప్పారు. అదే సమయంలో యూరోపియన్ యూనియన్తో కుదిరిన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం ఈ రంగానికి ఒక ప్రధాన సానుకూల పరిణామంగా నిలిచిందన్నారు. అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారంగా ఎఫ్టీఏ ద్వారా. ఈయుకి భారతీయ సముద్ర ఆహార ఎగుమతి పై , దిగుమతి శుంకాలు పూర్తిగా తగ్గిన ఉన్నాయన్నారు. దీనివల్ల భారతీయ ఎగుమతులకు అంతర్జాతీయ పోటీ దారులతో సమాన అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.







# తండ్రిని మించిన తనయ ప్రియాంక



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ జిల్లా జీవియంసి కార్యాలయంలో కార్పోరేటర్ లతో 2026 బడ్జెట్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో బాగంగా 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక 6వలో పలు సమస్యలు పరిష్కరించాలని అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేయాలని విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు కి గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్‌కి పలు వినతులు సమర్పించారు. 1) 6వ వార్డు 38వ సచివాలయం పరిధిలో జె.యన్.యన్. యు.ఆర్. యమ్(కే2) కాలనీలో 3 వేలు మంది నివాసితులు ఉన్నారు.కాలనీలో అంగన్వాడీ కేంద్రం లేక సుమారు 1.5 కిలో గర్భిణీ స్త్రీలు పిల్లలు రేషన్ కోసం వెళ్ళవలసి వస్తుంది కాలనీలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని. 2)కొమ్మాది గ్రామంలో పెండింగ్ లో ఉన్న 100 అడుగుల బి.టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని. 3) జె.యన్.యన్.యు. ఆర్.ఎమ్ (కే2) కాలనీలో 3 వేల మంది నివశిస్తున్నారు వీరు ఏదైనా శుభకార్యాలు నిరతవహించాలి అనుకున్నా కళ్యాణ మండపం లేదు కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని. 4)38 వ సచివాలయం పరిధిలో కె2 కాలనీ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలలో తుప్పలు పెరిగిపోయి విష సర్పాలు సంచిరించుచూ స్థానికలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి తుప్పలు తొలిగించి పార్కు తో పాటు ఓపెన్ జిమ్ నిర్మాణం చేపట్టాలని. 5)38 వ సచివాలయం పరిధిలో గల కొమ్మాది,జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ అమరావతి కాలనీ,కె2 కాలనీ,కే3 కాలనీ గల ఇళ్ళుకు ఇంటి పన్నులు వేయించి లబ్దిదారులకు హక్కలు కల్పించాలని. 6)38 వ సచివాలయం పరిధిలో గల కొమ్మాది, జీ.ఎన్.ఎన్. యు.ఆర్.ఎమ్ అమరావతి కాలనీ,కే2 కాలనీ,కే3 కాలనీలో గల ఇళ్ళు పైన వాటర్ 8వ పేజీలో




# వైసీపీ బలోపేతానికి కృషి చేస్తాం..



విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికవేత్త జి.వి.రామచంద్రరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి తూర్పు నియోజవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో విశాఖ తూర్పు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో తూర్పు నియోజవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఉండే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో పోటీ చేసే ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అండగా ఉంటా అని తెలియచేశారు. జి.వి. రామచంద్రరావు నిబద్ధతను గుర్తించి, పార్టీ అధిష్టానం వారికి త్వరలోనే సముచిత స్థానం కల్పిస్తుందని మనస్ఫూర్తిగా పలువురు ఆశిస్తున్నారు.








## విశాఖలో విషాదం

### జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కింద పడి చీఫ్ ఇంజినీర్ ఆత్మహత్య - సూసైడ్ నోట్ లభ్యం..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దువ్వాడ రైల్వే స్టేషన్‌లో ఓ యువ ఇంజినీర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఒక ప్రైవేట్ సంస్థలో చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న హర్షవర్ధన్ (36) బుధవారం ఉదయం ఈ దారుణ నిర్ణయం తీసుకున్నారు. హర్షవర్ధన్ బుధవారం ఉదయం ఇంట్లో ఒక సూసైడ్ నోట్ రాసి పెట్టి బయటకు వెళ్లారు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అందులో పేర్కొనడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే న్యూపోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు గాలిస్తుండగానే, దువ్వాడ రైల్వే స్టేషన్‌లో విజయవాడ వైపు వెళ్తున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కింద పడి ఒక వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు హర్షవర్ధన్‌గా గుర్తించారు. హర్షవర్ధన్ బలవన్మరణానికి కుటుంబ కలహాలే ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో తేలినట్టు తెలుస్తుంది. చేతికి అందొచ్చిన కుమారుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధిలో ప్రజలూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ తమ ప్రాంత అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు, పట్టణాలు సుభిక్ష మవుతాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. నియోజక వర్గంలోని 86వ వార్డు బ్రహ్మవరత్ నగర్ కాలనీ వాసులు తమ సొంత నిధులతో నిర్మించుకున్న కల్వర్టును బుధవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాలనీ మౌలిక వసతుల కోసం స్థానికులే చొరవ చూపి సొంత నిధులు వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నియోజక వర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, వసతుల కల్పనకు ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. వార్డు క్లస్టర్ ఇన్చార్జి వేగుంట శ్రీనివాస్, జనసేన వార్డు అధ్యక్షుడు కాదా శ్రీను, భాజపా మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు కొర్లన రమేష్, రాయుడు నాగేశ్వరరావు, మనపురం గణపతి, అరిపాక లక్ష్మణ్, సుబ్బయ్య, గుంపన వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



## మురళీమోహన్‌కు గంటా అభినందన

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించిన ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మాగంటి మురళీమోహన్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అభినందించారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ సినీరంగానికి సుదీర్ఘ కాలం సేవలందించిన మురళీమోహన్‌కు పద్మశ్రీ ప్రకటించడం తెలుగు సినీ పరిశ్రమను గౌరవించు కోవడమేనన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన మురళీమోహన్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి బ్యాచ్‌మేట్ల ఆర్థిక సహాయం

### - సీపీ డా. శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా రూ.1,02,500 అందజేత

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పీలా అప్పారావు (హెచ్.సి-2861) గత నెల 21న అనారోగ్య కారణంగా అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన భార్య అంధురాలు కాగా, ఇద్దరు పిల్లలు ఎంబీఏ పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అప్పారావు 1998 బ్యాచ్‌కు చెందిన తోటి ఉద్యోగులు ఐక్యంగా స్పందించి రూ. 1,02,500 ఆర్థిక సహాయం సమకూర్చారు. ఈ మొత్తాన్ని బుధవారం నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి కుటుంబ సభ్యులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగస్వాములైన పోలీసు సిబ్బందిలో ఇలాంటి ఐక్యత, సహానుభూతి అభినందనీయమని తెలిపారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్‌కు పోలీసు శాఖ నుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలు వీలైనంత త్వరగా అందేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే నగర పోలీసు శాఖ తరఫున కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరమైనా తనను నేరుగా సంప్రదించాలని, ఇందుకోసం తన ఫోన్ నంబర్ 7995095799 అందుబాటులో ఉందని తెలిపారు.

## డాక్టర్ మానసకు 'టైమ్స్ ఐకాన్' పురస్కారం

### -మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అందజేత




గాజువాక ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న గాజువాక కిమ్స్ ఆసుపత్రి న్యూరాలజిస్ట్ డాక్టర్ వూడి మానసను ప్రతిష్టాత్మక 'టైమ్స్ ఐకాన్ హెల్త్ కేర్-2026' పురస్కారం వరించింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆమెకు ఈ అవార్డును అందజేసి అభినందించారు. అత్యుత్తమ న్యూరో ఫిజీషియన్‌గా ఆమెను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. డాక్టర్ మానస సాధించిన ఈ ఘనతపై గాజువాక 67వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఆమెను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన వైద్యురాలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాధు యోగనాథ్, కళారత్న సుంకర చలపతిరావు, తుంపాల శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారులు వి. అజయ్ కుమార్ (మల్కాపురం), బి. సూర్యకళ (గాజువాక), పి.వి. రమణ (పెదగంట్యాడ), ఆదినారాయణ తదితరులు పాల్గొని డాక్టర్‌ను అభినందించారు.

## పెందుర్తిలో 3 కేజీల గంజాయి పట్టివేత

### - ఆరుగురు నేరస్తులు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



నగరంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పర్యవేక్షణలో, పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనలతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో 3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెందుర్తి--సరిపల్లి చెక్‌పోస్ట్ సమీపంలో అరుకు ప్రాంతం నుంచి విశాఖపట్నం వైపు అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, మధ్యవర్తుల సమక్షంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహీంద్రా బొలెరో ప్యాసింజర్ వాహనం తో పాటు, హీరో సూపర్ స్ప్లెండర్ మోటార్ సైకిల్ ను పోలీసులు అడ్డుకుని తనిఖీ చేయగా, రెండు ప్యాకెట్లలో గంజాయి లభ్యమైంది. ఈ ఘటనలో ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా చెందిన కర్మబిర పాంగి (26), భావని ఖిల్లా (32), లక్ష్మణ్ ఖోరా (44), బలరాం ఖిముండి (32), గోబర్ధన డలే (32)తో పాటు, అల్లూరి సీతారామరాజు జిల్లా చెందిన కిముడు లక్ష్మణరావు (27)ను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని తూకం వేయగా, ఆకులు, కొమ్మలు, గింజలతో కూడిన నిషేధిత మాదక ద్రవ్యంగా నిర్ధారించినట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయితో పాటు రెండు వాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లు (ఒప్పో, వివో, సామ్‌సంగ్, వన్‌ప్లస్, రియల్‌మీ)ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇటువంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## పెందుర్తిలో గుల్లాట జూదంపై పోలీసుల దాడి - ముగ్గురు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బహిరంగ ప్రదేశాల్లో అక్రమ జూద కార్యకలాపాలపై పెందుర్తి పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రహల్లాదపురం నూకాంబిక దేవాలయం సమీపంలో నిర్వహించిన దాడిలో గుల్లాట జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు, పెందుర్తి పీఎస్‌కు చెందిన ఏఎస్ఐ బి. కాళీ ప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో డబ్బులు పందెంగా పెట్టి గుల్లాట ఆట ఆడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పెందుర్తికి చెందిన పెతకంసెట్టి శ్రీనివాసరావు (43), గుడిసి కోటి (22), గుణుపురి రమేష్ (35)లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి గుల్లాట ఆటకు ఉపయోగించిన ఫ్లెక్సీ పటం, ఆరు గుళ్లు, లెదర్ డొక్కుతో పాటు రూ. 1,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. డబ్బులు పందెంగా పెట్టి గుల్లాట ఆట ఆడటం ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం నేరమైనందున, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతున్నదని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో జూదం, గుల్లాట వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పెందుర్తి పోలీసులు హెచ్చరించారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి -నిర్వాహకురాలు,విటుడు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సామాజిక దురాచారాల నిర్మూలన దిశగా పెందుర్తి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పర్యవేక్షణలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దాడిలో వ్యభిచార గృహం నిర్వాహకురాలిని అరెస్ట్ చేశారు. పెందుర్తి మండలం కృష్ణరాయపురం, బీహెచ్‌పీవీ టీచర్స్ కాలనీ పరిధిలోని ఒక డూప్లెక్స్ ఇంటిలో వ్యభిచార గృహం నడుస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు ఏసీపీ నుంచి పొందిన సెర్చ్ వారంట్ ఆధారంగా మధ్యవర్తుల సమక్షంలో తనిఖీలు చేపట్టగా, అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. దాడిలో సంపతరావు హేమలత (46) అనే మహిళ వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తూ, మహిళలను వ్యభిచారానికి ప్రోత్సహించి డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే నరిసెట్టి హరిబాబు (27) అనే వ్యక్తి వ్యభిచారంలో పాల్గొంటూ పట్టుబడ్డాడు. వ్యభిచారానికి గురైన మహిళలను బాధితులుగా గుర్తించి, చట్ట ప్రకారం రక్షణ కల్పించినట్లు పోలీసులు తెలిపారు. వ్యభిచార గృహం నిర్వహించిన నేరానికి సంబంధించి, ఐటీపీ యాక్ట్--1956 లోని సంబంధిత సెక్షన్ల కింద నిర్వాహకురాలు హేమలతతో పాటు విటుడు హరిబాబును అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. బాధిత మహిళలకు పునరావాస చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యభిచారం, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక దురాచారాలపై ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇటువంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని పెందుర్తి పోలీసులు హెచ్చరించారు.

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన - యువకుడి అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డ ఘటనలో ఓ యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సెక్షన్ 123తో పాటు పోక్సో చట్టం సెక్షన్లు 7, 8 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు ప్రకారం .. ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఎంవీపీ కాలనీ, సెక్టార్--3లోని ఓ హోటల్ గదిలో ఈ ఘటన చోటు చేసుకుంది. కళాశాల నుంచి ఇంటికి తిరిగి రాని తన 17 ఏళ్ల మైనర్ కుమార్తె కోసం కుటుంబ సభ్యులు వెతకగా, సాయంత్రం సమయంలో ఓ క్యాబ్ డ్రైవర్ ద్వారా ఆమె ఎంవీపీ కాలనీలోని హోటల్ హెవెన్ వద్ద ఉన్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు బాలికను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. పోలీసుల విచారణలో, రాకేశ్ (20) అనే యువకుడు బాలికను , ఆమె స్నేహితురాలిని హోటల్‌కు తీసుకువెళ్లి గది అద్దెకు తీసుకొని మద్యం సేవించిన అనంతరం బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాధితురాలు వెల్లడించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎంవీపీ సీఐ కె.ఎన్.ఎస్.వి. ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిని అరెస్ట్ చేసి బుధవారం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పిల్లలు, బాలికలపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామని, పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### మెడికవర్ ఆంకాలజీ విభాగం వైద్యనిపుణులు




అరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణం లో ఉన్న మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో "సర్వీవోర్స్ అస్ ఫస్ట్ రెస్పాండర్స్ "అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ నుంచి కోలుకున్న వారు (సర్వైవర్లు) ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రారంభ దశలో గుర్తింపు, సకాలంలో చికిత్స ఎంత ముఖ్యమో తమ అనుభవాల ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆంకాలజిస్ట్ వైద్యులు మాట్లాడుతూ.. భారతదేశంలో క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతున్నదని, "దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, గణాంకాల ప్రకారం, ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అయితే క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే 50 శాతం కంటే ఎక్కువ కేసులు నివారించగలిగేవి లేదా పూర్తిగా నయం చేయగలిగేవి అని పేర్కొన్నారు. క్యాన్సర్‌పై భయం అపోహలు కారణంగా చికిత్స ఆలస్యం అవుతుందని, ప్రస్తుతం అందుబాటు లో ఉన్న కీమోథెరపీ టార్గెట్టెడ్ థెరపీ, ఇమ్యూనో థెరపీ వంటి ఆధునిక చికిత్సల ద్వారా ప్రారంభం దశలో మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ కన్సల్టెంట్ మెడికల్ ఆన్ కాలజిస్ట్ డాక్టర్ రమావత్ దేవ్, చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కార్తీక్ చంద్ర, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. అభిలాష్ గవర్రాజు, డా. విద్యాసాగర్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. లాలిత్య స్వర్ణ, ఆసుపత్రి సెంటర్ హెడ్ డా. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ రోడ్‌లో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

### ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేంద్ర ప్రసాద్

ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం "యునైటెడ్ బై యూనిక్" థీమ్ కు అనుగుణంగా కాళీమాత టెంపుల్ నుండి వైఎంసిఏ వరకు 'మూవ్ ఫర్ లైఫ్' అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ హాజరై జెండా ఊపి క్యాన్సర్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహనను ఆసుపత్రి గోడలకు మించి తీసుకెళ్లడంలో సమాజంలోనికి నివారణ ఆరోగ్య కార్యక్రమాలలో నిమగ్నం చేయడంలో అపోలో క్యాన్సర్ సెంటర్ నిరంతర ప్రయత్నాలను ఆయన ప్రశంసిస్తూ దానితో పాటు ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, కృషిని తెలియజేశారు. అపోలో వైద్యులు మాట్లాడుతూ.. ప్రతి క్యాన్సర్ ప్రయాణం ప్రత్యేకమైనది అయినప్పటికీ ముందస్తు రోగి నిర్ధారణ సకాలంలో క్యాన్సర్ వైద్యం వైద్యునితో సంప్రదింపులు, స్క్రీనింగ్ ఫలితాలు, ఆధారిత చికిత్స రోగి పరిస్థితిని ఘననీయంగా మెరుగుపరుస్తాయని తెలిపారు. అనంతరం కలెక్టర్‌తో పాటు అపోలో సి ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ అపోలో క్యాన్సర్ సెంటర్ ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీలను ప్రారంభించారు. ఈ ఉచిత ప్యాకేజీలు ఫిబ్రవరి 28 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డాక్టర్ వెంట్రపాటి ప్రదీప్, డాక్టర్ ఎం పి ఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ సమన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం



ఆనందపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండలంలోని మిందివానిపాలెంలో ఉన్న విశ్వనాథ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముచ్చెర్ల గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వి.నాగేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఉమాదేవి, స్థానిక నేతలు ఎస్.ఎర్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని మాట్లాడుతూప్రజలు సహకారంతో వారంరోజులు పాటు అవగాహన కార్య క్రమాలు, స్వచ్ఛభారత్, గాయత్రి వైద్య కళాశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరం, నీటివినియోగం, హెచ్ఐవీ, పల్స్ పోలియో ర్యాలీలు, మహిళా సాధికారత కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ అంశాల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు.

## క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

ఆనందపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని ప్రముఖ రేడియేషన్ ఆంకాల జిస్ట్, గ్లోబల్ క్యాన్సర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ నవ్య చెప్పారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేముల వలసలోని శ్రీ సత్య సాయి ఒకేషనల్ కాలేజ్ లో బుధవారం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ నవ్య మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ పై అవగాహన లేక పోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని సకాలంలో జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్ ని నివారించవచ్చని తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత పాటించాలని సూచించారు. క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే డాక్టర్ ను సంప్రదించి వైద్య సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపల్ రామచంద్రరావు, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రటరీ కోన ప్రకాశ్, లాజరస్, సత్య, పద్మ, వినీత సరస్వతి, రామలక్ష్మి, లలిత, శ్రీనివాస్, విద్యార్థిలు పాల్గొన్నారు.

## కార్మికుల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




ఆనందపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజవంతం చేయాలని సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి కోరారు. భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆనందపురం మార్కెట్లో, ఫ్లైఓవర్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విదంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు కేటాయించాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం కార్మికులు, వివోఏలు, ఆర్పీలు, స్కూల్ శానిటేషన్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ముఠా, ఆటో, తోపుడు బళ్ళు తదితర అసంఘటిత కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాటి పరిష్కారం కోసమే దేశం వ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు, కె.అప్పల రాము, పి.సత్తిబాబు, కె.లక్ష్మి, పి.గౌరి, జె.అప్పారావు, జె. వెంకటరావు తదితరు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంగ్లీష్ క్లబ్ ప్రారంభోత్సవం!

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



సమత కళాశాలలో విద్యార్థుల భాషా నైపుణ్యాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.సి.సుధీర్ (రిటైర్డ్ ఆంధ్ర యూనివర్సిటీ ఆంగ్ల విభాగ అధిపతి) పాల్గొని మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాషకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇంగ్లీష్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.విజయ రవీంద్ర మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా డిబేట్స్, గ్రూప్ డిస్కషన్స్, పబ్లిక్ స్పీకింగ్, రోల్ ప్లేలు, లిటరరీ యాక్టివిటీస్ వంటి తదితర కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.సారాబంది, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.శిల్ప, ఆంగ్లఅధ్యాపకులు యు. శ్రీదేవి, ఇ.వంశీ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను ఇంగ్లీష్‌లో వ్యక్తపరచి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమత కళాశాలలో ప్రారంభమైన ఈ ఇంగ్లీష్ క్లబ్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యానికి 'వార్షిక మొబిలైజేషన్' కీలకం - అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా పోలీస్ సాయుధ బలగాల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించే వార్షిక మొబిలైజేషన్ రీఫ్రెష్ ట్రైనింగ్ బుధవారం కైలాసగిరి పోలీస్ కవాతు మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా ఏ.ఆర్. పోలీసులకు 15 రోజుల పాటు వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణపై ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థంగా స్పందించేలా సిబ్బందిని సిద్ధం చేయడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశం. ఇండోర్ మరియు అవుట్ డోర్ క్లాసులు, సర్వీస్ రూల్స్, వ్యూహాత్మక ప్రణాళికలు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ "పోలీస్ విధుల్లో ఒత్తిడి సహజం, అందుకే ఈ రీఫ్రెష్ ట్రైనింగ్ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడుతుంది. సిబ్బంది క్రమశిక్షణతో కూడిన శిక్షణను అభ్యసించి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి" అని పిలుపునిచ్చారు. విధులతో పాటు సిబ్బంది తమ కుటుంబ సంక్షేమం, పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన హితవు పలికారు. ?శిక్షణ కార్యక్రమ వివరాలను ఏ.ఆర్ ఆర్.ఐ బి.రామకృష్ణారావు వివరిస్తూ, అదనపు ఎస్పీ సందేశం సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయం పేరుతో ఆక్రమణకు యత్నం

### ప్రభుత్వ భూములు కాపాడాలని ఆరిలోవ ప్రజలు

ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ప్రభుత్వ భూములు కాపాడే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంటే వీటికి దీటుగా కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూములుపై కన్నేసి ఆలయాల పేరుతో ఆక్రమణలకు పాల్పడుతున్నారు. తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద ఉన్న క్రిస్టియన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న సుమారు 500 గజాలు ప్రభుత్వ స్థలంపై అక్కడ అధికార పార్టీ నాయకులు ఆలయం పేరుతో కబ్జా చేసేందుకు సిద్ధమవుతున్నారంటూ ఆరిలోవ ప్రజలు నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ స్థలములో పశువులు పాకగా ఏర్పరచుకున్నారు. తదుపరి అమ్మవారు ఆలయం పేరుతో కబ్జా చేసేందుకు ఈ మధ్యకాలంలో వార్డులో పదవులు పొందిన కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కూడా సంప్రదించగా ఆయన ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసి తిరస్కరించినట్లు సమాచారం. ఇప్పటికే అక్కడ ఉన్న ప్రభుత్వ భూముల్లో ఆలయం... ఆ పక్కనే ప్రైవేట్ వ్యక్తులు ఆ స్థలాలను చదును చేసి కమర్షియల్ గా ఉపయోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆరిలోవ ప్రజలు కోరుకుంటున్నారు.




# హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే వైయస్ జగన్ లక్ష్యం

- జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపణ

**అనకాపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)**



హిందువుల మనోభావాలనుపై దెబ్బతీయటమే లక్ష్యంగా పెట్టుకొని వైయస్ జగన్ తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ జరిపించారని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్డు టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదం లో కల్తీ జరిగిందని సుప్రీంకోర్టు తను నివేదికలో రుజువు చేసినప్పటికీ వైసీపీ నాయకులు ఇంకా బొకాయించడానికి విశ్వ ప్రయత్నాలు చేయుదు సిగ్గుచేటు అన్నారు. అప్పటి చైర్మన్ వై వి సుబ్బా రెడ్డి పిఏ అకౌంట్ కి కోట్లాది రూపాయలు నిధులు ఏ విధంగా వచ్చే అనే దానిపై పూర్తి దర్యాప్తు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని దేవాలయాల్లోని భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అంతకుముందు అక్కడ ఉన్న దివాంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో అనకాపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతబాబు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ జి కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే జనవాణి..

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పట్టణంలోనే జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు సంబంధించిన జనవాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనవాని కార్యక్రమంలో పాల్గొని ప్రజలు నుండి స్వయంగా అర్జీలు సేకరించి అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. పరిష్కారం కాని వాటిని అధికారులకు సూచించి వారం తిరిగే లోపు వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, వివిధ శాఖల చెందిన ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గ్రామంలో గోర్జు స్థలాన్ని కబ్జా చేస్తున్నారు కాపాడండి...

**ఎలమంచిలి ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం సర్వే నెంబరు 110లో 90 సెంట్లు 109,110 మధ్య ఉన్న గోర్జిలోని తాటి చెట్లను కూల్చివేసి ఆ యొక్క గోర్జును పూర్తిగా గ్రావెల్ తో కప్పి వేసి వారి స్థలంలో కలిపి వేసుకున్నారు. సర్వే నెంబరు 109 లో ఉన్న ఏర్పాటు చేసుకున్న రహదారిని పై ఉన్న లేఔట్ సంబంధించిన వారు ఈ యొక్క రహదారి ఉపయోగిస్తున్నారు. ఈ యొక్క లేఔట్ వేయుటకు 30 అడుగుల రోడ్డు ఉండవలెనని గ్రామ ప్రజలు నిర్ణయించుకున్న 10 అడుగుల రోడ్డును పెద్దపెద్ద వాహనాలు వెళ్ళుట వలన చిన్న పిల్లలు పెద్దవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, భారీ వాహనాలు వెళ్లడం వలన ధూళి విపరీతంగా వస్తుందని ఈ సందర్భంగా అక్రమంగా ఆక్రమించుకున్న గోర్జును కాపాడాలంటూ జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర విజయకుమార్కు ఫిర్యాదు చేశారు. పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్ కొత్త ఎర్రవరం గ్రామానికి చెందిన గణేష్ ఆధ్వర్యంలో యువకులంతా కలిసి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కు పూర్తిగా గ్రామస్తుల సమస్యను వివరించారు.



## మున్సిపాలిటీ పరిధిలో సంత ఆశీల వేలంపాట ఖరారు...

- 21 లక్షల 15 వేల ఐదువందలకు దక్కించుకున్న నాగిరెడ్డి కాసు బాబు...

**ఎలమంచిలి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని రోజువారి, వారపు సంత , మేకల కబేలాల , పశువుల మార్కెట్ ఆశీల పశువుల వేలంపాట బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో నలుగురు పాల్గొనగా అధికంగా 21,15,500 కు నగిరెడ్డి కాసుబాబు పాట ఖరారైంది. గత ఏడాది కంటే 15000 అధికంగా రాబడి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో విశ్వేశ్వరరావు, మేనేజర్ విజయకుమార్, నానాజీ పాల్గొన్నారు.



## శాంతిశ్రీని అభినందించిన మాజీ ఎంపీ బోదుపు గోవింద్..

**ఎలమంచిలి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పట్టణంలోని పాత వీధికి చెందిన శాంతి శ్రీ గ్రూప్ 2 రాత్రి వర్షంలో ఉత్తీర్ణత సాధించి ఎలమంచిలికి పేరు ప్రఖ్యాత తెచ్చినందుకు మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ సన్మానించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ గ్రూప్ 2 లో ఆగిపోకుండా ఉన్నతమైన పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని శాంతి శ్రీ కి సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోద్ధపు ఎర్రయ్య దొర, నాలుగవ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస రావు, వైసిపి నాయకులు కొటారు కొండబాబు, పిల్లా త్రినాథ్, ఏ బి ఎల్ రాజు పాల్గొన్నారు.



## చంద్రబాబుకి నియోజకవర్గ సమస్యలను వివరిస్తున్న పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని పలు సమస్యలు అభివృద్ధి పై తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసిన ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు సమస్యలను అధినేతకు దృష్టికి తీసుకెళ్లారు దీనిపై అధినేత సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని, అభివృద్ధి కి చర్యలు చేపడతానని తెలిపారని పప్పల చలపతిరావు తెలిపారు.



## మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన బుద్ధ నాగ జగదీష్

**అనకాపల్లి ఫిబ్రవరి 4: (ప్రభాతవార్త)** అనకాపల్లి పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరవ్వడానికి విచ్చేసిన ఎక్సైజ్, గనులు శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ను బుధవారం ఉదయం అనకాపల్లి విచ్చేసిన సందర్భంగా విజయ రెసిడెన్సులో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలికి అనంతరం శాలువతో సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలపై జిల్లాలో జరిగిన కార్యక్రమాలను మంత్రి రవీంద్ర కు వివరించారు. తెలుగుదేశం రాష్ట్ర నాయకులు దాడి రత్నాకర్ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా నగిరెడ్డి అమ్మాజీ ఎన్నిక...

**ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఏటికొప్పాక 1 ఎంపీటీసీ నగిరెడ్డి అమ్మాజీ బుధవారం ఎన్నికయ్యారు. మండల పరిషత్ మీటింగ్ హాల్లో వైస్ ఎంపీపీ ఎన్నికను ప్రిసైడింగ్ అధికారి పీకేపీ ప్రసాద్ నిర్వహించారు. ఆరుగురు ఎంపీటీసీల్లో నలుగురు ఎన్నికకు హాజరై అమ్మాజీని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అమ్మాజీని వైస్ ఎంపీపీగా ఎన్నికైనట్టు ధృవపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గా ఎన్నికైన అమ్మాజీని ఎంపీపీ శేషు, నగిరెడ్డి అచ్చియ్యనాయుడు,, ఎంపీడీవో కొండలరావు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.



## ఘనంగా జిల్లా టిడిపి కార్యవర్గ ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

**అనకాపల్లి ఫిబ్రవరి 4 :(ప్రభాతవార్త)**






జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం అంగ రంగ వైభవంగా జరిగింది. స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న పెంటకోట కన్వర్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని జిల్లా నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా టిడిపి అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశీనా యుడు, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంస్థ గతంగా పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే తెలుగుదేశం పార్టీ తమ ప్రత్యేక వారవడినే చాటుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, అనకాపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాజాదీశ్వరరావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు మళ్ల సురేంద్ర, పి వి జి కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, జిల్లా నలుమూలల నుండి టిడిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గా అమ్మవారికి వెండి హస్తాలు వితరణ

**మాకవరపాలెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మాకవరపాలెం బీసీ కాలనీలో వేంచేసిన దుర్గ అమ్మవారికి కేజీ వెండి హస్తాలు (చేతులు)భక్తులు అందజేశారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రం మాకవరపాలెంలో శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారికి మాకవరపాలెం చెందిన పూసర్ల రామకృష్ణ జ్ఞాపకార్థం వెండి వస్తువులు అందజేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మనమంచి మల్లికార్జునశర్మకు అమ్మవారి అలంకరణలో భాగంగా వెండి హస్తాలను అందజేసినట్లు తెలిపారు.1కేజీ వెండితో అమ్మవారి ఆరు చేతులకు వెండి తొడుగులు సమర్పించారు. మాకవరపాలెం గ్రామానికి చెందిన పూసల రామకృష్ణ కుమారులైన శ్రీధర్, మురళి, శ్రీకాంత్, తదితరులు ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ బీసీ కాలనీలో వేంచేసిన అమ్మవారు మహిమతో ఎన్నో సత్కార్యాలు జరిగాయన్నారు. మహిమగల తల్లికి భక్తులు కోరిన కోర్కెలు తీరిన వెంటనే తగిన రీతిలో అమ్మవారికి వివిధ రూపాలలో అలంకరణకు అవసరమైన వస్తువులను భక్తులు అందజేయడం జరుగు తుందన్నారు.

## అంగరంగ వైభవంగా ఎంవిఆర్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి,పిబ్రవరి4;( ప్రభాత వార్త)**





ప్రముఖ వ్యాపార వేత్త, సంఘం సేవకులు ముత్యాల వెంకటేశ్వర రావు ( ఎం వి ఆర్) జన్మదిన వేడుకలు వాడవాడలా బుదవారం ఘనంగా జరిగాయి.తమ అభిమాన నాయకుడు చల్లగా ఉండాలని పలు దేవాలయాలలో పూజలు నిర్వహించారు. గెలుపై సాగర.... ఆ గెలుపే నీదిరా.... అనే మాటలకు అర్ధం వచ్చే విధంగా అనకాపల్లి జిల్లాలో ఉన్న ఏకైక వ్యక్తి గా ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్ ) తమప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఉదయం నుంచే అన్ని ప్రాంతాల్లోని కుల పెద్దలు, అభిమానులు స్తాని కనరసింగరావు పేటలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపాన ఎం.వి.ఆర్ యువసేన సభ్యుడు గైపూరి రాజు పర్యవేక్షణలో అన్న సమారాధన కార్యక్రమం పెద్దఎత్తు నఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్ )చేతుల మీదుగా ప్రారంభించారు. చోడవరం... లో.ఎం.వి.ఆర్ యువసేన సభ్యుడు వెంకట శ్రీను ఆధ్వర్యంలో ఎం వి ఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు హాస్టల్ పిల్లలకు అన్న సమాధానం ఏర్పాటు చేశారు.అదే విధంగా, గతంలో ఉచిత బస్సు యాత్రలకు, ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్లి వచ్చిన వారు ఎం వి ఆర్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు, . అలాగే, జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఆలయ నిర్మాణాలు కొరకు ఆర్థిక సాయం పొందిన కమిటీ సభ్యులు, ఫెలోషిప్ సభ్యులు కూడా ఎం.వి.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. ఎం వి ఆర్ మీడియా కో ఆర్డినేటర్ సర్వారావు ( అవ్వ) పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతపట్ల అభిమానాన్ని చాటుకున్నారు.

## పన్ను బకాయిలు వసూలు వేగవంతం చేయాలి

- డిఎల్పిఓ నాగలక్ష్మీ

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



పంచాయితీల్లో పన్నుబకాయలు వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీరాజ్ డి డి డి ఓ నాగలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. చీడిగుమ్మల, ఎర్రవరం పంచాయతీల్లో డిడిడిఓ పర్యటించారు. పన్నుల వసూల్ పై పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీలో వ్యాప్తంగా 47 పన్ను వసూలు పూర్తయిందని అన్నారు. పంచాయతీల పారిశుద్ధం పై విఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరణ జరుగుతుందని పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాలను మరింత అభివృద్ధి చేసి సంపద సృష్టించేందుకు, వనరులు సమకూర్చేందుకు తగిన ప్రణాళికలు చేసుకోవాలన్నారు. పారిశుద్ధంలో 100 ప్రజా సంతృప్తి పొందిన ఏ ఎల్ పురం కార్యదర్శి డిప్యూటీ ఎంపీడీవో కొరప్రోలు శ్రీనివాస్, జోగంపేట పంచాయతీ కార్యదర్శులకు అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది, పంది పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే వేగవంతం కావాలి అక్షరాంధ్ర లక్ష్యాలను సాధించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)**



వచ్చే రెండు రోజుల్లో ఫామిలీ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ కుటుంబ సర్వే, అక్షర ఆంధ్ర, ఈ.పి.టి.ఎస్ అప్లోడ్ తదితర కార్యక్రమాల పై వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మండల వారీగా ఎంపీడీఓల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గృహ సర్వే గడువు లోపలే శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 72 శాతం పూర్తయిందని, దీనిని ప్రాధాన్యతా కార్యక్రమంగా భావించి పూర్తి చేయాలన్నారు.అక్షరాంధ్ర కార్యక్రమం క్రింద జిల్లాలో 89944 మంది నిరక్షరాస్యులను గుర్తించామని, వారందరినీ వాలంటీర్ల తో మ్యాప్ చేసి అక్షరాస్యులుగా దిద్దే కార్యక్రమం వెంటనే జరగాలని, మార్చి నెలలో నిర్వహించే ప్రత్యేక పరీక్షకు సిద్ధం చేయాలని తెలిపారు. ఇప్పటికే వారికి అవసరమగు పుస్తకాలు, పెన్సిళ్లు తదితర సామగ్రి వచ్చిందని, అక్షరాస్యత కార్యక్రమాలు వేగంగా జరిగేలా చూడాలని డి.ఆర్.డి. డ్వామా, ఎస్ జి ఎస్ డబ్ల్యూ శాఖల జిల్లా అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వాలంటీర్ల రిజిస్ట్రేషన్ శతశాతం జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్డి ఎ, డ్వామా పథక సంచాలకులు శచి దేవి, పూర్ణిమ దేవి, ఎస్ జి ఎస్ డబ్ల్యూ సమన్వయ అధికారి ఎస్ మంజుల వాణి, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓ లు, నర్సీపట్నం, యలమంచిలి, అనకాపల్లి మున్సిపాల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాకు దారి కల్పించండి.. రైల్వే ఏడిఎన్‌కు వినతి.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని పెద్ద బోదు గల్లం శివారు రామకృష్ణాపురం దర్గాకు రైల్వే ట్రాక్ కింద భాగంలో సిమెంట్ దిమ్మలతో వాల్ నిర్మిస్తున్నారని, దానివలన దర్గాకు రహదారి మార్గం మూతపడ్డదని తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని బుధవారం ఎంపీటీసీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొర్ల గోవిందు, ఆ గ్రామ ముస్లిం పెద్దలు రజక బాయ్, నాగూర్ మీరా ల తో కలిసి కాకినాడ జిల్లా తుని రైల్వే ఏడిఎన్ కి వినతి పత్రం సానుకూలంగా స్పందించిన ఆయన రైల్వే కింది భాగంలో కడుతున్న సిమెంటు దిమ్మల పరిస్థితి పూర్తిస్థాయిలో దర్గాకు దారి ఉండేటట్లు డి ఆర్ ఎం తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను గోవిందు ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవం





**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చేనేత కాలనీలో ఆంజనేయ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవం సందర్భంగా హోమం, అభిషేకం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఆలయాన్ని ఆనుకుని ఉన్న గణపతి ఆలయ వార్షికోత్సవం గురువారం జరిపేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానం జరగనున్నది. వార్షికోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ అలంకరణలో విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున వస్తారని అంచనాలతో ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

## పరీక్షా సమాధానపత్రాలు పరిశీలన: ఎంఈవో కే.నరేష్

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో పదవతరగతి విద్యార్థుల వందరోజుల కార్యాచరణప్రణాళికలను పరిశీలించే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని బుధవారం నక్కపల్లిహైస్కూల్ లో స్లిప్ టెస్ట్ సమాధానపత్రాలను మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, అదనపు ఎంఈఓ రుత్తల నాగన్నదొరలు సమగ్రంగా పరిశీలించారు.పరీక్ష పత్రాల మూల్యాంకనం అనంతరం విద్యార్థులకు ఇచ్చి విశ్లేషణ చేయాలన్నారు.ఏయే అంశాలలో వెనుకబడియున్నారో వాటిపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు.పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పూర్తిగా సమయాన్ని చదువుపై దృష్టి సారించేలా చూడాలని,ఉపాధ్యాయులు రాత్రివేళ ఇంటివద్ద ఫోన్ లు ద్వారాగానీ, లేదా ఇండ్లకు వెళ్ళి గాని మోనిటరింగు చేయాలని సూచించారు.

## ఆకట్టుకున్న క్రాఫ్ట్ ప్రదర్శనలు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**




మండలంలో నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆర్ట్ కళాప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది .స్థానిక మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్,ఆర్ నాగన్నదొరలు ఈ కార్యక్రమాన్ని తిలకించి చక్కనిఅభిరుచితో వివిధరకాల మోడల్స్ ను తయారుచేసిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి వి రమణ,రాజశేఖర్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులకు శంకుస్థాపన.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**




మండలంలోని ఉపమాక గ్రామంలో హెట్టిరో సి ఎస్ ఆర్ నిధులు ద్వారా ఉపమాక నుంచి శివాలయం వీధి వరకు నిర్మించే సిమెంటు రోడ్డు పనులకు గ్రామ పెద్దలు కొప్పిశెట్టి బుజ్జి, కొలనాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మాట్లాడుతూ ఉపమాక గ్రామాన్ని రహదారుల విషయంలో ఔషధ పరిశ్రమ హెట్టిరో ముందుకొచ్చి అభివృద్ధి చేస్తుందని సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి జగదీష్ తో పాటు తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు తదితరులు ఉన్నారు.

## నిర్లక్ష్యంగా ఉండకండి.. రోగులకు సేవలు అందించండి: డిసిహెచ్ శ్రీనివాస్

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)





ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమపూర్వకంగా పలకరించి వారికి అత్యవసరమైన వైద్య సేవలను ఏ విధంగా అందించగలమనేది గుర్తించి సేవలు అందజేయాలని, ఏ ఒక్కరి పట్ల నిర్లక్ష్యం వద్దని జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి శ్రీనివాస్ సూచించారు. బుధవారం సాయంత్రం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడిన ఆయన వైద్యులు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫార్మసీలో అత్యవసరమైన మందులు సరిపడా ఉన్నాయా లేదా అనేది ఫార్మసిస్ట్ ఇమామ్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి నూతనంగా రోగుల కోసం కడుతున్న ఆసుపత్రి క్యాంటీన్‌ను మరమ్మ తుల గురైన ఆసుపత్రి ప్రహరీ గోడను పరిశీలించారు. వైద్యులు అనూష తోపాటు స్టాఫ్ నర్స్ వరలక్ష్మితో ప్రతిరోజు వస్తున్న ఓపి అందిస్తున్న చికిత్స అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో కొంత సమయం హెచ్చించైనా ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్యం అందించినట్లు కృషి చేయాలని కోరారు. ఆస్పత్రికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్ వివరాలను జూనియర్ అసిస్టెంట్ అభిలాష్, డిసిహెచ్ శ్రీనివాస్ కు తెలియజేశారు. ముందుగా ఎఫ్ ఆర్ ఎస్ పరిశీలించారు.గతం కంటే ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రి సేవలు సక్రమంగా ఉన్నట్లు రోగుల ద్వారా తెలుస్తుందని సంతోషమని అన్నారు. ఆసుపత్రికి హెట్టిరో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని వారిని అభినందించారు.

## యర్రంశెట్టికి టిడిపిలో ప్రత్యేక గుర్తింపు

మాకవరపాలెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం జి.నగరం గ్రామానికి చెందిన యర్రంశెట్టి వెంకటరమణకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పించడంతో అనకాపల్లి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని జి.వెంకటాపురం పంచాయతీ జి.నగరం గ్రామానికి చెంది కాపు సామాజిక వర్గానికి చెందిన యర్రంశెట్టి వెంకటరమణ మండల తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గతంలో వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ గా మహిళా రిజర్వేషన్ లో వెంకటరమణ సతీమణి రమణమ్మ 201317 వరకు సర్పంచ్ గా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అనుచరుడుగా గుర్తింపు పొందిన వెంకటరమణను గత ఏడాదిలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ గా నియమించారు. ప్రస్తుతం అనకాపల్లి టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి పార్లమెంట్లు పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, సమక్షంలో వెంకట రమణ ప్రమాణ స్వీకారం చేశారు. మాకవరపాలెం మండలంలో తెలుగుదేశం పార్టీలో ఒకేసారి రెండు పదవులు వరించిన వ్యక్తిగా యర్రంశెట్టిని పలువురు ప్రశంసిస్తున్నారు. అనకాపల్లి పార్లమెంటు పార్టీటిడిపి ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన యర్రంశెట్టి వెంకటరమణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు, పిఏసిఎస్ అధ్యక్షులు శీరంరెడ్డి చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణను అభినందిస్తున్నారు.

## నేడు ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీచాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతం

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త)



అడ్డరోడ్డు తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు), ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతం జరుగునని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 10 గంటలకు అడ్డరోడ్డు తిమ్మాపురం శ్రీ ఆదర్శ పాఠశాలలో విద్యాదీప్తి సంస్కార స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు విద్య విలువలు, వ్యక్తిత్వంపై మార్గనిర్దేశం చేయనున్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు ఉప్పాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో జరుగునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొంటారన్నారు. విద్య. విద్యార్థులు. గురువులు. ఆధ్యాత్మిక విషయాలపై ఎల్లప్పుడూ భక్తి భావంతో ఉంటారని ఆయన అన్నారు.

## ఆన్‌లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి: డిప్యూటీ డిఇఓ

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త)



పదవతరగతి విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా సబ్జెక్టు నిపుణులచే నిర్వహిస్తున్న తరగతులను అన్ని ఉన్నత పాఠశాలల్లో సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని డిప్యూటీ డీఈవో పెన్నాడ అప్పారావు పేర్కొన్నారు.బుధవారం ఉదయం మండలంలో పెద్ద గుమ్ములూరు హైస్కూల్లో నిర్వహిస్తున్న ఆన్లైన్ తరగతులను విద్యార్థులు అవగాహన చేసుకుంటున్న తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే లైవ్ లో అడిగేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికలపై మానిటరింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు బుధవారం సైన్స్ సోషల్ హిందీ ఆన్లైన్ తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులకు సూచనలు. సలహాలు. అందించారు.

## రైతులకు శుభవార్త :కొబ్బరి సాగుపై హెక్టారుకు 56వేలు సబ్సిడీ

(రాంబిల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త)



కొబ్బరి సాగు చేసే రైతులకు హెక్టార్ కు రూ 56వేలు రాయితీ అందిస్తున్నామని ఉద్యాన అధికారి ఎం. సాయి ప్రియ తెలిపారు, మండలంలో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) కు సేకరించిన వీఆర్. అగ్రహారం గ్రామంలో పరిహారం తక్కువగా చెల్లించారని రైతుల ఫిర్యాదు పై ఆమె బుధవారం ఆ తోటలను పరిశీలించారు, కలెక్టరేట్ లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 25 ఏళ్ల వయసున్న కొబ్బరి చెట్టుకు కేవలం రూ. 450లు చొప్పున చెల్లించడం పై రైతులు అర్జీలు పెట్టుకున్నారు, దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆమె ఆ కొబ్బరి చెట్లను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొబ్బరి సాగు చేపట్టే రైతులకు కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా రాయితీ అందిస్తున్నామన్నారు, కొబ్బరి నాటిన రెండేళ్ల వరకు ఎకరాకు రూ 23000 చొప్పున రాయితీ ఇస్తామన్నారు, ఇలా హెక్టార్ కు 56000 చొప్పున గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు ఈ రాయితీ ఇస్తున్నామని ఆమె చెప్పారు, ఒక కుటుంబంలో ఎంతమంది పేరుతో భూములు ఉన్న వారందరికీ ఇది వర్తిస్తుందన్నారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు, పరిహారం తక్కువగా చెల్లించిన కొబ్బరి చెట్లు పై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని ఆమె చెప్పారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు సైకిల్ పంపిణీ

(ఎస్ రాయవరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త)



ఎస్ రాయవరం గ్రామంలో మండల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థినిలకు మండల వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ఆధ్వర్యంలో బుధవారం సైకిళ్లు పంపిణీ కార్యక్రమంలో జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజవర్గ రథసారథి రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత సొంత నిధులతో ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగిందని. మన నియోజకవర్గంలో అనితమ్మ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మన నియోజకవర్గ చేసుకున్న పుణ్యమని ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కొమ్మిరెడ్డి నాగలక్ష్మి.గ్రామ శాఖ అద్యక్షులు కర్రి శ్రీనివాసరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దాల ఏ బి శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జ్ కోన రామ్మోహన రావు. గ్రామ ఉపాధ్యక్షులు మక్కా సూర్య ప్రకాష్, దుబాసి జ్యోతి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు శతశాతం ఆన్లైన్లో వసూలు పూర్తి చేయాలి

- డిప్యూటీ ఎంపీడీవో బి. సత్యనారాయణ

(ఎస్ రాయవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త)



మండలంలో లింగరాజుపాలెం. తిమ్మాపురం. పెద ఉప్పలం గుడివాడ. గ్రామపంచాయతీలలో బుధ వారం పంచాయతీలలో అమలు జరుగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశం మేరకు ఈ నెల 15 వ తేదీ నాటికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆన్లైన్ ప్రక్రియ ద్వారానే ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీ సిబ్బంది. గ్రామప్రజలలో అవగాహన కల్పిస్తూ టీంవర్క్ గా పని చేస్తూ ఇంటి పన్నులు వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచితకళ్లద్దాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

- ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పిఓ తిరుమని శ్రీ పూజ

పాడేరు,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:



విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం బుధవారం జిల్లా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పాడేరు ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా శ్రీకృష్ణపురం ప్రభుత్వ పాఠశాల చదుతున్న 17 విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిణి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలియచేశారు. కంటి అద్దాలు తప్పనిసరిగా వాడుకుంటే దృష్టి లోపాలను నివారించవచ్చునని తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.టి.విశ్వేశ్వరనాయుడు జిల్లా వ్యాప్తంగా 347 పాఠశాల తనిఖీలు చేయగా 2000 విద్యార్థులు దృష్టి లోపాలను గుర్తించడం జరిగినది. వీరందరికీ ప్రభుత్వం తరుపున కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలియచేస్తున్నాం. ముఖ్యంగా పిల్లలు సెల్ ఫోన్ వాడకం వలన కంటికి సంబంధించిన దృష్టి లోపాలు రావటానికి ఎక్కువ అవకాశం ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటరావు అప్తల్మిమిక్ అధికారి, సంజీవ పాత్రుడు ఆరోగ్య విస్తరణ అధికారి హెచ్‌యం మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

## అతివేగం కన్నా ప్రాణం మిన్న: ఎస్సై ఎల్ సురేష్

డుంబ్రిగూడ: ఫిబ్రవరి 4:(ప్రభాతవార్త:)



రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాల నివారణపై మండలంలోని బుధవారం కించమన్న వారపు సంతలో ద్విచక్ర, ఆటో, జీపు డ్రైవర్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అవగాహన అలవర్చుకొని ప్రమాదాల నివారణకై తోడ్పాటు నివ్వాలని అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అవగాహనతోనే ఎటువంటి విషయాన్ని అయినా నిర్మూలించగలమని ఆయన చెప్పారు. ముఖ్యంగా వాహనం నడిపే వాహన చోదకులు హెల్మెట్ వినియోగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయితీ ఖాతా ఇకెవైసికి వివరాలు తీసుకురండి:ఎంపిడిఓ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయితీల సర్పంచులు వారి పంచాయతీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఈ. కె. వై. సి తప్పనిసరిగా చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంకు ఎస్. టి. ఓ వస్తున్నారన్నారు. ప్రతీ సర్పంచ్ రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు తేవాలన్నారు. ఎస్. టి. ఓ, సర్పంచులు కలిసి రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకుకు కలిసి వెళ్లి ఇ. కె. వై. సి చేయించడం జరుగుతుందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు అన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు : ఎస్ఐ హెచ్చరిక

అరకులోయ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



వాహనదారులు నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా రికార్డ్ లు కలిగి ఉండాలని లేనియెడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు హెచ్చరించారు. బుధవారం అరకులోయ డిగ్రీ కళాశాల సమీపంలో ఎస్సై గోపాల రావు తమ సిబ్బందితో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా రికార్డులు లేని వాహనదారులకు, అలాగే నిబంధనలు పాటించని ఏడుగురు వాహనదారులపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గోపాలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే నిబంధనలు పాటించకపోవడం వలన కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు, పలువురు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని, ప్రజల కూడా సహకరించాలని కోరారు.

## దాబాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తాం: ఎస్సై

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త)



మండలం పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మరియు దాబాల్లో మద్యం సేవిస్తున్న పదిమంది వ్యక్తులను బుధవారం రాత్రి పట్టుకోవడం జరిగిందని వారిపై కేసునమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నా మన్నారు. అంతేకాకుండా బహిరంగంగా మద్యం సేవించడానికి అనుమతించిన దాబా యజమానులు పై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా ఎంవిఆర్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి,(రూరల్) ఫిబ్రవరి4: ( ప్రభాతవార్త)

ప్రముఖ వ్యాపార వేత్త, ముత్యాల గార్మెంట్ అధినే తముత్యాల వెంకటేశ్వరరావు(ఎం.వి.ఆర్) జన్మదిన వేడుకలు స్థానిక కోట్ని వీధి కళ్యాణ మండపం వద్ద బుధవారం రాత్రి కోరుకొండ వాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ముత్యాల రాజ, అప్పికొండ రవిశంకర్, కడిమి వెంకట్, గైపూర్ రాజు, కోట్ని హర, శెనాపతిగణేష్, కోట్ని వీధి పంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## నేడు గుర్తేడు నూతన మండల కేంద్రం ప్రారంభం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పోలవరం నూతన జిల్లాలో 11 మండలాలు ఉండగా, కూటమి ప్రభుత్వం 12 వ మండలంగా గుర్తేడుని ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం 1030 గం. లకు నూతనంగా ఏర్పడిన గుర్తేడు మండల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పాల్గొనడం జరుగుతుందని పార్టీ శ్రేణులు తెలిపారు. కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన మండల పార్టీల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల సభ్యులు హాజరు కాగలరని తెలియజేస్తున్నారు.

## అక్షరాంధ్ర రిజిస్ట్రేషన్ చేయించండి: ఏపిఓ శ్రీనివాస్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



నిర్లక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాంధ్రకు నిర్లక్ష్యరాస్యులు ఆధార్, ఫోన్ నంబర్లతో రిజిస్ట్రేషన్ ను చేయించాలని రాజవొ మ్మంగి ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచిం చారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 3,500 మంది పురుషులు,4,500 మంది మహిళలు నిర్లక్ష్యరాస్యులుగా గుర్తించడం జరిగిందన్నారు. 8 వేల మందికి 800 మంది వలంటీరు ఉచితబోధనను జరుగుతుందన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులు మార్చి నాటికి అన్నీ పూర్తి చేసి భువన యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ. పి. ఓ శ్రీనివాస్, జె. ఈ శ్రీనివాస్ రెడ్డి, టి.ఏలు పి. పార్వతి, పి. అంజిరెడ్డి, కె. వీరవర లక్ష్మీ, సి. హెచ్. లోవకుమారి, ఎస్. తులసి తేజస్వని, జి. రాజబాబు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వారి జీవన విధానంపై కొనసాగుతున్న శిక్షణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త




మహిళా సంఘాల వ్యక్తిగత, కుటుంబ, గ్రామాభివృద్ధి, మహిళా సంఘాల జీవన విధానంలో ఆర్థిక అభివృద్ధి సాధించడంపై శిక్షణా కార్యక్రమం మండల సమాఖ్య కార్యాలయంలో మండల అద్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ఏ. పి. యం. రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఐ. బి. డి. పి. యం కనకారావు ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సుస్థిర జీవనోపాదులు, సామాజిక భద్రత వంటి అంశాలపై వివరించారు. సమగ్ర ఆర్థిక, సామాజిక, అభివృద్ధి పై నివేదికలు తయారు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు పప్పుల బాలమ్మ, కోసూరి లక్ష్మీ, ఎల్లం మంగ, ఆరు మండలాల ఏ. పి. ఎంలు రామాంజనేయులు, నీలి సూరిబాబు, స్వామి, సీసీలు, ఎల్సిలు, 59 వి. ఓ లీడర్లు పాల్గొన్నారు.

## తప్పుల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

- 36 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేసిన శ్రీపూజ

అరకు రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



అరకు నియోజకవర్గ పరిధిలోని అరకు మండలం, లిట్టిగూడ గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా ఎటువంటి తప్పులు లేని, రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను 36 మంది లబ్ధిదారులకు బుధవారం ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెతో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్ను దొర, గ్రామ సర్పంచ్ దాసు బాబు,అరకు మండల తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు.సాంకేతిక ధ్రువీకరణ ఈ కేవైసీ పాసుపుస్తకాల పంపిణీ అనంతరం, లబ్ధిదారులైన రైతులకు వెంటనే ఈ కేవైసీ ప్రక్రియను నిర్వహించారు. తద్వారా యాజమాన్య హక్కులను డిజిటల్ పద్ధతిలో ధ్రువీకరించి, రైతులకు పూర్తి భరోసా కల్పించారు. రీ సర్వే వల్ల భూ వివాదాలకు ముగింపు పడటమే కాకుండా, పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అత్యంత పారదర్శక పద్ధతిలో, ఎక్కడా పొరపాట్లు లేని రికార్డులను అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాస్ పుస్తకాల ముద్రణకు ముందే తహశీల్దార్ ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులు స్వయంగా గ్రామస్తుల వద్దకు వెళ్లి, పాస్ పుస్తకాల్లోని తప్పు ఒప్పులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే పాస్ పుస్తకాల ముద్రణకు పంపడం జరిగింది. డేటాలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు, అందరి వివరాలు సేకరించి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే పంపిణీ చేపట్టారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో తప్పులు లేని పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాన్సర్ అనేది భయం కాదు..

- ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ వివేక్ నాయక్

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త)



క్యాన్సర్ అనేది భయం కాదని అవగాహనతో ముందస్తు జాగ్రత్తతో జయించగలిగే వ్యాధి అని క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా అవగాహన కలిగి ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వివేక్ నాయక్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది బాలుర మరియు బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలతో సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం బాలికల మరియు బాలుర, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు క్యాన్సర్ పై ఆరోగ్య విద్యను అందించి అవగాహన కల్పించారు. అనంతరం సూపరిండెంట్ వివేక్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని నియమిత వైద్య పరీక్షలు ఆరోగ్యకరమైన జీవనశైలి సరైన ఆహారం ద్వారా క్యాన్సర్ ను దూరం పెట్టవచ్చని ఆయన అన్నారు. సమాజంలో క్యాన్సర్ పై అవగాహన పెంచడం మనందరి బాధ్యత అని క్యాన్సర్ తో పోరాడుతున్న వారికి మన మద్దతు ధైర్యం ఎంతో అవసరమని అన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించే అవకాశం ఉందని ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ చికిత్స మరింత సులభతరమైందన్నారు. కార్యక్రమంలో ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఆదిత్య వర్మ, ధరణి, హెడ్ నర్స్ సింహాచలం, ఫార్మసీ ఆఫీసర్ రమేష్, ఎన్. సి.డి. స్టాఫ్ నర్స్ సంధ్యారాణి, డీఈవో వంశీకృష్ణ తోపాటు వైద్య సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6న కినపర్తిలో బిజెపి విస్తృతస్థాయి సమావేశం : సెగ్గే సన్యాసిరావు

కొయ్యూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఈనెల 6న మండలంలోని కినపర్తిలో బిజెపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సెగ్గే సన్యాసిరావు తెలిపారు. బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షురాలు మఠం. శాంత కుమారి, పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి, ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, అరకు నియోజకవర్గ ఇన్చార్జి పాంగి రాజారావు, పాడేరు ఏఎంసి చైర్ పర్సన్ మంగతల్లి తదితరులతో పాటు పలువురు జిల్లాస్థాయి నేతలు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అను సరించాల్సిన విధివిధానాలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. కినపర్తి పంచా యతీతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు వార్డు సభ్యులు పేసా కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు జిల్లా అధ్యక్షురాలి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో గల బిజెపి నేతలు కార్యకర్తలు వివిధ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నవారు అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రమణయ్యపేట రహదారి సమస్య పోరాటంపై పోలీసులు నోటీసులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



గత నెల 22తేదీన గిరిజన సంఘం, రహదారి సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం గొంటువానిపాలెం నిర్మించాలంటూ కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట వద్ద రహదారిపై రెండు రోజులపాటు నిరవదిక నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బుధవారం ఏలేశ్వరం పోలీసులు గిరిజన సంఘ నేతలకు నోటీసులను ఇచ్చారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. వీరి వివరాలను రామారావు వెల్లడించారు. గిరిజన సంఘం మండల నాయకులు జర్తా రాజు, కోండ్ల సూరిబాబు, కాళ్ళ రాజుబాబు, పాండవుల సత్యనారాయణ, కుంజం జగన్నాథం, గిరిజన సంఘం జిల్లా నాయకులు మట్ల వాణిశ్రీ, కె శాంతి రాజు,ఈ సిరిమల్లిరెడ్డి, తీగల శ్రీనుల వారి ఇళ్లకు ఏలేశ్వరం పోలీసులు వెళ్లి 41 నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ రహదారి నిర్మించాలని శాంతియుత ఆందోళన చేపడితే ప్రభుత్వ అధికారులు రహదారి సమస్య పరిష్కరిస్తామని ప్రజలు, మీడియా ముఖంగా లిఖిత పూర్వక హామీ ఇచ్చారన్నారు. అధికారులు రహదారి నిర్మాణం చేపట్టకపోగా, తమపై అక్రమంగా కేసులు నమోదు చేసి, నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఈరహదారి నిర్మించే వరకు తమ పోరాటం ఆగదని అక్రమ అరెస్టులు, కేసులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని రామారావు తెలిపారు.

## దోనేలపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



గడుఓకుర్తి పంచాయతీ దోనేలపాలెం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయా ధికారి చక్రధర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. ఓ మాట్లాడుతూ ప్రతీ రైతు అగ్రిస్టాక్ పోర్టల్స్ లో పేర్లను నమోదు చేయించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ సహాయకులు సత్యనారాయణ, పశు వైద్య సహాయకులు చోడి చినబాబు, రైతులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో సి..డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలి: యంఇఓ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో 100 రోజులు విద్యా ప్రణాళికలో సి,డి గ్రేడ్ విద్యార్థినీ, విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిని సారించాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర అన్నారు. బుధవారం యంఇఓ కార్యాలయంలో అన్ని ఉన్నత పాఠశాలల హెచ్‌యంలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంఇఓ సత్యనారాయణదొర మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన వారి కోసం అదనపు తరగతులను నిర్వహించి నూరు శాతం పాస్ కావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో మాన సిక ఒత్తిడికి గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాల న్నారు. ఈనెల 9 తేదీ నుండి 17 తేదీ వరకూ పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎఫ్. ఏ. 4 పరీక్షలు 9 తేదీ నుండి 12 వరకూ ప్రాథమిక తరగతులకు జరుగు తాయని వెల్లడించారు. కార్యక్రమ ంలో యంఇఓలు కెవివి సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, హెచ్‌యం రమేష్‌బాబు, ప్రమీలా రాణి, శ్రీధర్, సిఆర్పిలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## సర్వే పై సచివాలయ సిబ్బందికి తగు సూచనలు



బాడంగి, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే లో భాగముగా ఈరోజు వీర సాగర గ్రామ సచివాలయ పరిధిలో గల పెంద్రంగివలస గ్రామంలో జరుగుచున్న సర్వేలో పాల్గొనడం జరిగినది. ఈ సర్వే పై సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేయడం జరిగినది. అదేవిధంగా అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు సంక్షేమ విద్య సహాయకులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి 100% వాలంటీర్ రిజిస్ట్రేషన్లు మరియు లెర్నర్ మ్యాపింగ్.. చేయాలని చేయాలని ఇందుకు గ్రామ పంచాయితీలో వి వో ఏ లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల యొక్క సహకారం తీసుకొని సత్వరమే పూర్తిచేయాలని తె లపడ ము జరిగినది.. మరియు యునైటెడ్ ఫ్యామిలీ సర్వే కి సంబంధించి ఏ రకమైన సచివాలయం ఉద్యోగి కి కూడా మినహాయింపు లేదని తెలపడం జరిగినది. బాడంగి మండలంలో గల అందరూ ఎంప్లాయిస్ వారికి కేటాయించిన క్లస్టర్ సర్వే కచ్చితంగా చేయాలని ఆదేశించడం జరిగింది.

## హామీలను విస్మరించారు.. అరాచక పాలన జరుపుతున్నారు.. శాసనమండలి విపక్ష నేత బొత్స..

చీపురుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూటమి పాలన ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రశ్నించిన వారి పైన దాడులు జరుపుతూ అరాచక పాలన చేస్తున్నారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి మండలం గొల్లల ములగాం గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామ కమిటీల నియామక ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. గడిచిన 18 నెలల పాలనలో రాష్ట్రంలో ఒక్క కొత్త పింఛను కూడా ఇవ్వలేదని దీని కారణంగా అర్హులైన ఎంతోమంది లబ్ధిదారులు ఆందోళన గురవుతున్నారని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో ప్రతి ఆరు నెలలకు అర్హులైన అలబ్ధిదారులకు కొత్త పింఛను మంజూరు చేసేవారిని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా గ్రామ వాలంటీర్లకు నెలకు పదివేలు జీతం ఇస్తామని చెప్పి వారిని మోసం చేశారని ఆయన. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన శాస్తి ప్రజలే చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొత్స కుమార్తె బొత్స అనూష, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు, పార్టీ మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు బెల్లాన వంశీ కృష్ణ, మండల వైస్ ఎంపీపీ కరిమజ్జి వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలి.. వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి..



చీపురుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండలం దేవర పొదిలం గ్రామంలో మన కుటుంబం మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కమిటీల నియమికాన్ని జరిపి వారికి దిశ నిర్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామకమిటీలో వేసిన కార్యకర్తలే భవిష్యత్ నాయకులు గా ఎదగాలన్నారు. అధికారంలో లేకపోయినా వైస్సార్ పార్టీ కార్యకర్త లు ప్రజల కష్టసుఖాల్లో వారికి అండగా ఉండాలని తెలిపారు,గ్రామాల్లో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు కమిటీలుతో పార్టీ ని బలోపేతం చెయ్యాలని కోరారు. ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో సైనికుడిగా పని చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 నాటికి జరగబోయే పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి జరపాలన్నారు. జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షులు, బెల్లాన త్రినాథరావు, నియోజకవర్గం వైస్సార్ పార్టీ మేధావుల ఫోరమ్ అధ్యక్షులు ఎం వి ఎస్ ఎన్ రాజు ,ఎంపీటీసీఅధికారులశ్రీనుబాబు,సర్పంచ్ చింతాడచందరావు, మాజీ ఎంపీటీసీ చింతాడ లక్ష్, పెద్ది గోవింద, జగ్గారావు, నీలంనాయుడు,వెంకీ, రాంకీ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళాలు ,యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 8న జిల్లా అండర్ - 9 చెస్ పోటీలు..

చీపురుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఈనెల 8న విజయనగరం జిల్లా అండర్ 9 క్యాటగిరిలో ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎడిఎన్ఎస్ వి ప్రసాద్ బుధవారం విలేకరులకు తెలిపారు. జిల్లా సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారి నుండి ఇద్దరు బాలికలను ఇద్దరు బాలురలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. పోటీలలో పాల్గొన దలచిన వారికి 2017 జనవరి 1 తేదీ తరువాత పుట్టిన వాళ్ళు అర్హులు గా గుర్తిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9642546955 కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవడంతోపాటు వివరాలను తెలుసుకోగలరని ఆయన వివరించారు.

## బొబ్బిలి వేణుగోపాల స్వామి రధమకు అరసాడ నుంచి లక్ష 11 వేల 111 రూపాలు విరాళం

బలిజిపేట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామం బుధవారం బొబ్బిలి శ్రీ వేణు గోపాల స్వామి రధమునకు బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు బేబీ నాయన పిలుపు మేరకు ఇది చారిత్రాత్మ గా 1930 బొబ్బిలలో శ్రీ వేణు గోపాల స్వామి వారి రథోత్సవము నుండి ఆగిపోయినది మరల పునః ప్రారంభించడానికి బొబ్బిలి రాజుల నడుం బిగించుకొని కంకరము కొట్టారు దీనికిగాను ప్రతి భక్తుడు నుంచి చందా రూపంలో ఉండాలని అతని యొక్క సంకల్పం దీనికి అరసాడ గ్రామం నుంచి సుమారుగా 1, 1111 అక్షరముల ఒక లక్ష పదకుండు వేల నూట పదకుండు రూపాయలు గ్రామంలో చందా రూపంలో వసూలు చేసి అరసాడ గ్రామ తెలుగుదేశం యువ నాయకుడు రెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఈ మొత్తాన్ని గ్రామ పెద్దల సమక్షంలో సమర్పించడం జరిగింది. అరసాడ గ్రామం విరాళ దాతలు, పాల్గొన్నారు

## కనకమహాలక్ష్మి హుండీ ఆదాయం 2. 42 వేల60 రూపాయలు ..



చీపురుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.

చీపురుపల్లి ల వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి ఆదాయం రెండు లక్షల 42 వేల 60 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్ నానాజీ బాబు వివరించారు. బుధవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అమ్మవారి హుండీలను తెరిచి విజయనగరం వారి సమక్షంలో లెక్కించారు. డిసెంబర్ 10 ,2025 నుండి ఫిబ్రవరి 4, 2006 వరకు హుండీలో గల ఆదాయాన్ని లెక్కించారు. దేవాదాయ తనిఖీదారు జి శ్యాం ప్రసద్ ఆధ్వర్యంలో ఆదాయాన్ని లెక్కించగా . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి. నాగరాజు , కమిటీ సభ్యులు ఇప్పిలి.పార్వతి, లెంక.చిన్నారావు , సబ్బి. ప్రియాంక, మేడూరి.రామ్ కిరణ్, గురానా సత్యం, భక్తులు మరియు గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డిఆర్ఎంతో నియోజకవర్గము సమస్యలను వివరించిన బొబ్బిలి ఎమ్మెల్యే

బొబ్బిలి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో ఉన్న రైల్వే శాఖ సంబంధించిన సమస్యలను విశాఖ రైల్వే డిఆర్ఎం కు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె రంగారావు గ్రూపు సభ్యులతో కలిసి సమస్యలను తెలియజేశారు. గతంలో బొబ్బిలి రైల్వే స్టేషన్ లో ఉన్న వ్యాగన్ లోడింగ్ పాయింట్ ను వలసకు మార్చడం వలన సుమారు 300 నుంచి 400 మంది కళాశాలు ఉపాధి లేకుండా అయిందని అన్నారు బొబ్బిలిలో లోడింగ్ పాయింట్ ఏర్పాటు చేసే విధంగా పునరాలోచన కావించాలని ఆయన కోరారు. బాడంగి మండలం దొరికిన వలస స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఆ మార్గంలో వెళ్లి ఒకటి రెండు మంది వ్యక్తులు మరణించడం కూడా జరిగిందన్నారు క్షణమే ఫుడ్ ఓవర్ బ్రిడ్జ్ ను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలన్నారు. బొబ్బిలి పట్టణం మల్లంపేట గ్రామం ద్వారకా నగర్ వాసులకు రైల్వే స్టేషన్ మధ్యలో రివాల్వింగ్ డోర్ ను ఏర్పాటు చేస్తే వారి ప్రయాణించవలసిన దూరం తగ్గుతుందని తెలియజేశారు. బొబ్బిలి రైల్వే స్టేషన్లో ప్రయాణికులు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు ఈ విషయాలపై డిఆర్ఎం తొందరగా ఈ సంవత్సరం పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు చిరంజీవి నంద్యాల వేణుగోపాలరావు కళ్ళెంపూడి సత్యనారాయణ పాల్గొన్నారు

## సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలి



గరివిడి ఫిబ్రవరి,4 ప్రభాత వార్త

డ్వాక్రా మహిళా సంఘాలకు సంబంధించి సీడ్ క్యాపిటల్ సభ్యులు తమ తమ వ్యాపారాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని వెలుగు చీపురుపల్లి నియోజకవర్గ ప్రత్యేక అధికారి సీతారామయ్య కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సీడ్ కాపిటల్ లబ్ధిదారులకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండలం లో 111 మంది మహిళలు 40 వేలు రుణాలు ద్వారా వివిధ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.వారి వ్యాపారాల్లో పురోగతి సాదించి ఇతర వ్యాపారాలు సాధనకు ముందుకు వస్తే అదనపు రుణాలు పొందే అవకాశం ఉందని ఆయన సూచించారు. తినుబండారాలు వ్యాపారాలకే పరిమితం కాకుండా పిండి మిల్లులు, బేకరీ, తదితర వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలు ఉత్సుకత చూపించి తమ ఆర్థిక స్థితిని మెరుగు పరచు కోవాలని కోరారు. మహిళ ల జీవన ప్రమాణాలు మెరుగవడమే ద్యేయంగా మహిళలు పురోగమించాలన్నారు.కార్యక్రమంలో వెలుగు ఏ పి ఎం ధనలక్ష్మి, సీసీ లు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం అరసాడ ఉన్నత పాఠశాలను అభివృద్ధికి పాటుపడదాం



బలిజిపేట ఫిబ్రవరి 4 ప్రభాత వార్త

బలిజిపేట మండలం అరసాడ గ్రామం బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయంగా పూర్వపు విద్యార్థిగా గుల్ల బాబ్జి 32 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు భద్రపరచు ఫైల్ ను ఒకరికి అందజేశారు గ్రామంలో గతంలో ప్రైమరీ పాఠశాల నుండి ఉన్నత పాఠశాలకు గత పెద్దలు కృషి వల్ల మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది అదే విధంగా మనందరం కూడా చేయి చేయి కలిపి మన గ్రామ ఉన్నత పాఠశాలను పురోగతికి తోడ్పడాలని చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి సాముల సింహాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వంగపండు జగదీశ్వర్ రావు విశ్రాంత ఉపాధ్యాయులు కెంగువ పాపినాయుడు గుల్ల స్వామినాయుడు వసంతాడ బాలమురళీకృష్ణ చుక్క స్వామి నాయుడు తెలుగుదేశం సీనియర్ నాయకులు గుల్ల సింహాచలం నాయుడు పిఏసి కైంపూడి సింహాచలం పెదంకలాం నీటి సంఘం టి సి అధ్యక్షులు గుల్ల రఘు మాజీ గ్రామ వార్డు సభ్యులు గుల్ల సింహాచలం మరియు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రసాయనాలతో పవిత్ర లడ్డును అపవిత్రం చేశారు

బొబ్బిలి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఎంతో విశిష్టత కలిగిన తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం రసాయనాలతో తయారుచేసి వైయస్సార్సీపి హయాంలో ఆ పవిత్రతను అపవిత్రతగా మార్చారని నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గిరడఅప్పలస్వామి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక ప్రసాదంగా పంపిణీ చేస్తున్న లడ్డు రసాయనాలతో తయారుచేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని జనసేన బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పలస్వామి అన్నారు. ఇదంతా వైయస్సార్సీపి హయాంలో జరిగిన మేము చేయలేదంటూ తప్పుడు సమాచారం ప్రజలకు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు దీనిపై మా ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తును ప్రారంభిస్తుందని అన్నారు నిర్ధారణ చేస్తే అపోహలు పోతాయని ఆయన తెలియజేశారు. జనసేన నాయకులు పాల్గొన్నారు

## బాల్యవివాహం వద్దు యోగ్యత వ్యవహారం ముద్దు - కృష్ణ కుమారి



రామభద్రపురం , ప్రభాతవార్త

ఈరోజు బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహాల నివారణ కొరకు వంద రోజులు ప్రచార కార్యక్రమం లో భాగంగా తారాపురం నందు ఉపాధి హామీ పని ప్రదేశంలో తల్లులకు తండ్రులకు బాల్య వివాహాలను గురించి బాల్య వివాహ నిరోధ చట్టం గురించి చైల్డ్ లైన్ నెంబర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది మరియు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించడమైనది కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్త ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది

## ఈ- క్రాఫ్ బుకింగ్ తప్పనిసరిగా రైతులు చేసుకోవాలి - వ్యవసాయాధికారి అమరా శివ

రామభద్రపురం , ప్రభాతవార్త



మండలంలోని ఈ- క్రాఫ్ బుకింగ్ రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరాశివ సూచించారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో మంగళవారం మొక్కజొన్న పంటకు ఈక్రాఫ్ బుకింగ్ చేశారు. ఈ రబీ సీజన్లో ఈ- క్రాఫ్ బుకింగ్ చేసుకున్న రైతులకు కనీస మద్దతు ధర పొం దవచ్చని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా రైతులు గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈ పంటలకు ఈ- క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సౌకర్యం కోసం ఏపీఎయిమ్స్ యాప్ ప్రవేశపెట్టిందని, దీనిని రైతులు వినియోగించు కోవాలని సూచించారు. దీనివలన రైతులు నేరుగా క్రాఫ్ బుకింగ్ చేసుకోవచ్చని, అలాగే ఈయాప్ ద్వారా మార్కెటింగ్ ధరలు, పురుగు నివారణ, తెగుళ్ళు, యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టం పొందడం ఈయాప్లో అప్లోడ్ చేస ఎకోవచ్చని సూచించారు. దీనివలన వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, దీనిపై హౌత్సాహక రైతులంతా దీనిపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బెవర వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



## పది పై పట్టు సాధించాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రానున్న పదవ తరగతి పరీక్షలలో పట్టు సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఎం. ఈ. ఓ లు యు ఎస్ ఎన్ మూర్తి, సిద్ధాంతం త్రినాధరావు అన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను బుధవారం వారు పరిశీలించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాన్ని వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ముఖ్యంగా కష్ట తరమైన మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థుల నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ ఏడాది జరగనున్న పది పరీక్షలలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల నుంచి శత శాతం వచ్చేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత స్థాయిని పెంచేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎం ఈ ఓ లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు సాధనలో మన డివిజన్ ప్రథమ స్థానంలో ఉండాలి

బొబ్బిలి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



లక్ష్యాలు సాధనలో మన డివిజన్ ప్రథమ స్థానంలో నిలవాలని డివిజనల్ పోస్టల్ సూపరిండెండెంట్ ఆర్ బాబురావు అన్నారు. బొబ్బిలిలో డివిజనల్ స్థాయి పోస్టల్ ఉద్యోగుల పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా కొండదేవుపల్లి పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ పోస్టల్ శాఖ ఉద్యోగ తెర్లి రామ సూర్య ప్రతాప్ నాయుడు ( చంటి) డివిజనల్ స్థాయిలో బొబ్బిలి శాఖకు ప్రథమ స్థానంగా ఆర్ డి ఎస్ పి ఎస్ ఎస్ ఏ లను శత శాతం పూర్తిచేసి రాష్ట్ర శాఖ నుంచి సన్మాన పత్రం అందుకున్నారు. చంటి సేవలను గుర్తించి జిల్లా పోస్టల్ శాఖ అభినందనలు తెలియజేయడంతో పాటు సన్మాన పత్రాన్ని కూడా అందజేశారు. ప్రతి ఒక్కరూ మార్చిలోగా తమ టార్గెట్లను పూర్తి చేయాలని పూర్తిచేసి ప్రథమ స్థానంలో మన పోస్టల్ డివిజన్ ను నేలపాలని అధికారులు కోరారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు గరివిడి విద్యార్థులు



గరివిడి ఫిబ్రవరి,4 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు గరివిడి ఉన్నత పాఠశాల కు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 8 వరకు చిత్తూరు జిల్లాలో జరగనున్న రెజ్లింగ్ పోటీల్లో గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన కె. శ్రీనిధి,జి.కీర్తి, ఏ.వెంకట లక్ష్మీ, ఎం.భార్గవి,ని.రాకేష్, డి.రూప కుమార్, జి.రాజ్ కుమార్, సంగిరెడ్డి సాయి లు పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల తెలిపారు. కొండ గుంపాము లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గరివిడి ఉన్నత పాఠశాల కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల పాఠశాల హెచ్ ఎం నిర్మల, ఆంగ్లోపాధ్యాయులు ఏ ఎస్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మొయిద ఉదయ్ కుమార్, సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, ఎస్.ఎం సి చైర్మన్ పల్లా రాంబాబు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

## గోల్జాం జడ్పీ హైస్కూల్కు సర్పంచ్ దంపతుల క్రీడా ప్రోత్సాహం

### విద్యార్థులకు ఆట వస్తువుల కోసం 30 వేల ఆర్థిక సహాయం

లక్కవరపు కోట ఫిబ్రవరి 4 ప్రభాత వార్త



లక్కవరపుకోట మండలం గోల్జాం గ్రామంలో విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే దిశగా ఆదర్శప్రాయమైన కార్యక్రమం నిర్వహించబడింది. గోల్జాం గ్రామ సర్పంచ్ తూర్పా టి. సంతోషి -- వెంకట రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గోల్జాం జడ్పీ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థుల క్రీడా అవసరాల నిమిత్తం తమ సొంత నిధులతో రూ.30,000 (ముప్పై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ నిధులను పాఠశాల విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్ బాల్ క్రీడకు సంబందించిన స్లగ్గర్ (బ్యాట్) పాటు ఇతర క్రీడా ఆట వస్తువుల కొనుగోలుకు వినియోగించనున్నట్లు ఎచ్ ఏం తెలిపారు. ఈ కార్యక్రమంలో కెంగం నర్సింగరావు తూర్పటి రామకృష్ణ సంతోషి దంపతులు తరుపున విరాళాన్ని పాఠశాలకి ఎచ్ ఏం కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వారు చేస్తున్న ఈ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.

## పర్యాటక రంగంలో మరో మణిహారం మహా లొద్ద

### జిల్లా పర్యాటక రంగంలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే జలపాతాలకు నిలయమైన మన్యం జిల్లా పర్యాటక రంగంలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. మహాలొద్ద జలపాతం ప్రారంభోత్సవంపై బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత ఎత్తైన, ఆకర్షణీయమైన జలపాతాల్లో ఒకటిగా పేరుగాంచిన 'మహాలొద్ద' జలపాతాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అధికారికంగా ప్రారంభిస్తారని అన్నారు. ట్రెక్కింగ్ చేసే సాహసికులకు, ప్రకృతి ప్రేమికులకు మరియు అడ్వెంచర్ పర్యాటకులకు ఈ జలపాతం సరికొత్త అనుభూతిని అందిస్తుందని అన్నారు. సాహస యాత్రికులకు ఇది స్వర్గధామమని అన్నారు. స్థానిక గిరిజనుల ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ డ్రివెన్ టూరిజం' పద్ధతిలో ఇక్కడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దీనివల్ల స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నట్లు కలెక్టర్ వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం ఇక్కడ ఒక అధునాతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా నందా గ్రామం నుంచి యువత భారీ బైక్ ర్యాలీతో జలపాతం వద్దకు చేరుకోనుందని, పర్యాటకుల కోసం స్థానికంగా జీపులను కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని ఇతర జలపాతాలకు తలమానికంగా నిలిచే ఈ మహాలొద్ద జలపాతాన్ని పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు సందర్శించి ఆనందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అవగాహన ర్యాలీ

పార్వతీపురం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త



ముందస్తు పరీక్షతో క్యాన్సర్ ముప్పు నివారించ వచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు, ఎన్సిడి పిఓ డా.టి.జగన్ మోహనరావు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ పై విజయం – స్క్రీనింగ్తో సాధ్యం, ముందస్తు పరీక్ష – క్యాన్సర్ నుండి రక్ష" వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో డా. భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజల్లో జీవనశైలిని,ఆహార నియమావళి మార్చుకోవలసిన ఆవశ్యకత ఉందని తద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అన్నారు. పొగాకు, కైని,గుట్కా మరియు ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్లాస్టిక్ ని ఎక్కువగా వినియోగించరాదని, ప్రతిరోజు శారీరక వ్యాయామం సమతుల ఆహారము తీసుకోవడం ద్వారా చాలా వరకు క్యాన్సర్, ఇతర వ్యాధుల్ని నివారించుకోవచ్చు అని అన్నారు. జిల్లా ఎన్.సి.డి అధికారి డా. జగన్ మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్.సి.డి 4.0 సర్వే లో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి క్యాన్సర్ పై స్క్రీనింగ్ నిర్వహిస్తూ నోటి , రొమ్ము , గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం జరుగుతున్నారు. అనంతరం వైద్యాధికారి పరీక్షించి ఆంకాలజీ విభాగాలకు క్యాన్సర్ తుది నిర్ధారణ కొరకు పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం క్యాన్సర్ అవగాహన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డిఎంహెచ్ఓ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య అధికారులు ఆఫీసు సూపరింటెండెంట్ కామేశ్వరరావు, కార్యాలయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్ నివాసితులు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



గరివిడి ఫిబ్రవరి,4 ప్రభాతవార

అపార్ట్మెంట్ నివాసితులు తమ తమ ఇళ్ల వద్ద విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు సూచించారు. గరివిడి లో గల విక్టరీ లేఔట్ గల అపార్ట్మెంట్ లో నివాసం చేస్తున్న గృహ వాసులతో ఆయన సమావేశమయ్యారు. సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో దొంగలను పట్టుకునేందుకు సిసి కెమెరాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. చోరీలు జరుగుతున్న నేపథ్యంలో గృహ వాసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## మనవీధి - మనభాధ్యత అందరది : స్పెషల్ ఆఫీసర్

సాలూరు పిబ్రవరి 4 ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచన సూచన మేరకు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వై నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో మనవీధి - మనబాధ్యత అనే కార్యక్రమం పురపాలిక అధికారులు సిబ్బంది నిర్వహించారు. బుధవారం అందులో భాగంగా పట్టణ 17వ వార్డు అక్యానవీధి లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన వీధి - మన బాధ్యత అంటే పరిసరాల పరిశుభ్రత యొక్క ఆవశ్యక తను ఇంకా వ్యక్తిగత పరిశుభ్రత పాటు ఆరోగ్యం పై అవలంబించవలసిన విధానాల గురించి వివరించారు.అలాగే నిల్వ ఉంచి తినే ఆహార పదార్థాల వాటి వలన కలిగే అనర్థాలు ఎంతో ప్రమాదమో పలు సూచనలు చేసారు.ఇన్చార్జ్ కమీషనర్ బి.వి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,ఏఈ అలేఖ్య స్వామి, పర్యావరణ కార్యదర్శులు ఇంకా మహిళలు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి : ఏఐటియుసి




సాలూరు పిబ్రవరి 4 ప్రభాతవర్త

సాలూరు పట్టణ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బలగ రాధ ఆధ్వర్యంలో శానిటరీ వర్కర్స్ ఇంకా సెక్యూరిటీ గార్డ్స్ పెస్ట్ కంట్రోల్ సిబ్బంది నిరసన చేపట్టారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతు వర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఇంకా 138 జీవో ప్రకారంగా జీతాలు చెల్లించాలన్నారు.అలాగే పండగ సెల వులు 15 రోజులు జాతీయ సెలవులు ఎనిమిది రోజులు వర్తింపజేయాలని కోరారు. అంతేకాకుండా కాంట్రాక్టు వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్,ఈఎస్ఐ వర్తింపజేసి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.అలాగే ప్రతిదానికి ఉద్యోగులను బెదిరించడం సరికాదని వారికి ఏఐటియుసి ఎప్పుడూ అండగా ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. యూనియన్ నాయకులు విశ్వేశ్వరరావు,కిరణ్,అర్జున్, కావ్య ఇంకా వర్కర్స్ పాల్గొన్నారు.

## రైతులందరూ విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి



పాచిపెంట, పిబ్రవరి 4 ప్రభాతవార్త

రైతులందరూ తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని రాబోయే రోజులలో ఎరువులు విత్తనాలు అన్నదాత సుఖీభవ మరియు ఇతర వ్యవసాయ పథకాల లబ్ధి కోసం విశిష్ట సంఖ్య తప్పనిసరి అని కాబట్టి రైతులు విశిష్ట సంఖ్య నమోదు కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. శతాభి పెద కంచూరు చిల్లమామిడి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల విశిష్ట సంఖ్య నమోదు చేస్తున్నామని పోడు పట్టాలు అటవీ భూముల పట్టాలకు నమోదు జరుగుతుందని కాబట్టి గిరిజన రైతులందరూ తప్పనిసరిగా విశిష్ట సంఖ్య పొందాలని ఆధార కార్డు తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. శతాభి గ్రామంలో వరి నాట్లను పరిశీలించారు. తేలికపాటి వరినాట్లు ఒకటి లేదా రెండు మొనలు మాత్రమే వేసు కుంటే ఒక చదరపు మీటర్కి కనీసం 44 మొనలు ఉండేటట్లుగా నాటుకోవడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. తిండి గింజల కోసం పండించే వరి పంటలో ఎలాంటి ఎరువులు వాడవద్దని కేవలం జీవామృతాల ద్వారా పండించుకోవాలని సూచించారు. చిల్లమామిడిలో మట్టి నమూనాల సేకరణను పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ క్లస్టర్ ఇన్చార్జి సురేష్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరు సకాలంలో ఇండ్ల నిర్మాణం చెప్పట్టాలి- మండలం స్పెషల్ ఆఫీసర్ సునీల్ కుమార్

రామభద్రపురం, ఫిబ్రవరి,4 ప్రభాతవార్త

మండల స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన,ఎంఆర్వో ఆఫీసులో రామభద్రపురం, కొండకెంగువ గ్రామ పంచాయతీలకు సంబంధించి హౌసింగ్ గ్రాండ్లు రిలీజ్ అయిన సభ్యులతో మాట్లాడటం జరిగినది. ఉగాది నాటికి అందరూ కూడా హౌస్ నిర్మాణాలు కంప్లీట్ కావాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కొండకెంగువ గ్రామపంచాయతీకి సంబంధించి హౌసింగ్ లబ్ధిదారుల గృహాలు నిర్మాణం స్థితిని పరిశీలించడం జరిగినది. సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగినది. రామభద్రపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు 100 డేస్ ప్రోగ్రాంని ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు.ఎంపీడీవో రత్నం మరో అబ్బురాఫిజాన్,హౌసింగ్ ఎాజు వెంకటేశ్వర్రావు, సురేష్ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఈఓ ధనుంజయ మజ్జి



కవిటి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఎంఈఓ ధనుంజయ మజ్జి అన్నారు. బుధవారం మండలం డిజిపుట్టుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం, పదవ తరగతి వంద రోజుల ప్లాను, రికార్డులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా ఉండాలని ఇందులో తప్పనిసరిగా మెనూ పాటించాలని తెలిపారు. పదో తరగతి విద్యార్థుల్లో శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అలానే గ్రామస్తులతో మాట్లాడి పాఠశాలలో బడి బయట ఉన్న పిల్లలను కూడా చేర్పించాలంటూ అంతేకాక ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు స్వచ్ఛమైన త్రాగునీరు : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)
మత్స్యకారులకు స్వచ్ఛమైన నీటిని అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం మండలం కవిటి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు నడుము కట్టామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్ పందల కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, మాజీ సర్పంచ్ ఆరింగి మధు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి పుల్లటి సంతోష్, తెలుగుదేశం నేతలు బెందాళం తిరుమలరావు, మాజీ ఎంపీటీసీ పొందూరు బాలకృష్ణ, వజ్ర రంగారావు, మండల పరిషత్ ఏవో శ్రీనివాసరెడ్డిలతోపాటు పలువురు అధికారులు, తెలుగుదేశం నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ, ప్రాధాన్యతపై అవగాహన



కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
పిఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్, ఎం.ఎస్.పల్లిలో మట్టి నమూనాల సేకరణ మరియు దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమదాలవలస సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కు చెందిన కె.కృష్ణారావు అసిస్టెంట్ డైరెక్టర్, బి.రవికుమార్ అగ్రికల్చర్ ఆఫీసర్, బి.పద్మనాభం అగ్రికల్చర్ ఆఫీసర్, కె.సురేష్ కంచిలి మండల వ్యవసాయాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ ఎస్ఎస్‌హెచ్‌సి పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానం, మట్టి పరీక్షల అవసరం, పంట దిగుబడుల పెంపులో మట్టి ఆరోగ్య ప్రాముఖ్యత వంటి అంశాలపై విద్యార్థులకు విశదంగా వివరించారు. మట్టి పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగం, భూసారాన్ని కాపాడు కోవడం ఎలా అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శివప్రసాద్, సైన్స్ టీచర్, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ అధికారులు సమాధానాలు ఇచ్చి, భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో ఉన్న అవకాశాలపై ప్రోత్సాహకరంగా మాట్లాడారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మట్టి ఆరోగ్యం పట్ల ఆసక్తి పెరిగిందని, భవిష్యత్తులో ప్రకృతి వనరుల సంరక్షణలో వారు చురుకుగా పాల్గొంటారని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## గ్రేట్ రిపబ్లిక్ డే సేల్

అరసవిల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
కంపెనీ వారి మొదటి పెద్ద షాపింగ్ ఈవెంట్ ద గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026లో కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొనటం, భారీగా డిమాండ్ కనిపించిందని అమెజాన్ ఇండియా బుధవారం రిపోర్ట్ చేసింది. కస్టమర్లు ప్రీమియం ఉత్పత్తులకు అప్‌గ్రేడ్ అయ్యారు, ఆరోగ్యవంతమైన జీవన శైలులను అవలంభించారు. ఆశయాలు మరియు అవసరాలకు కావలసిన సామాగ్రి కోసం కూడా కస్టమర్లు కొనుగోళ్ళు చేశారు. ఇందుకు విస్తృతశ్రేణి ఉత్పత్తులు, వేగవంతమైన డెలివరీ, నిరాఘాటమైన అనుభవం దోహదం చేశాయి. ప్రైమ్ డే కస్టమర్లు అదేరోజు డెలివరీ కోసం చేసిన ఆర్డర్లు గత ఏడాదితో పోలిస్తే 2.5 రెట్లు పెరిగాయి. 'ద అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ పలు కీలకమైన ట్రెండ్లను పటిష్టం చేసింది. అందులో, మొదటిసారి కస్టమర్లు అయినవారు ప్రత్యేకించి 2వ మరియు 3వ శ్రేణి పట్టణాలకు చెందినవారు బలంగా పాల్గొనటం. స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఫ్యాషన్ మరియు సౌందర్య సాధనాల శ్రేణుల వ్యాప్తంగా ప్రీమియమైజేషన్ వైపుకు మొగ్గు స్పష్టంగా కొనసాగటం మాకు కనిపించింది. కస్టమర్లు ఎఐ సుసజ్జితమైన ఫీచర్లను ఉపయోగించి, విషయాలను తెలుసుకుని తమకు కావలసిన ఉత్పత్తులను నిర్ణయించుకునే వైఖరి పెరిగింది.

## జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం

### -భావనపాడులో పార్టీ జెండా ఆవిష్కరణ సభలో తిలక్



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే మనందరి లక్ష్యమని ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుని వలే పని చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలం భావనపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి జెండాను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న వైఎస్ఆర్సిపి నాయకులపై దాడి చేసి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎన్ని దాడులు చేసిన అక్రమ కేసులు పెట్టిన ప్రజల తరపున నిరంతరం వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలందరూ మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు, మహిళలకు తిలక్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బుద్ధా మోహన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బి.రాజ్యలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మార్పు నాగభూషణరావు, జీరు బాబురావు, చిన్ని జోగారావు, బై ధర్మారావు, కారాడ చిన్నబాబు, బత్తిని పకీరు, బి.వాసుదేవరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
సీతంపేట మండలంలో డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.4.78 కోట్లు నిధులతో మంజూరైన 12 డోలీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అమిరామానుగూడ, జగతపల్లి నాయుడుగూడ, జాతపు జగతపల్లి, కొండాడ రోడ్డు, చీడిమానుగూడ, పొంద్ర జెట్టి రోడ్డు, జలుగుగూడ, అంటిమానుగూడ, ఎగువ దారబందం, నడిమిదారబందం గ్రామాలకు రహదారి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి. సవరతోట ముఖలింగం, నాగేశ్వరరావు, సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
పదవ తరగతి విద్యార్థులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని ఐటీడీఏ సీతంపేట ఉప విద్యాశాఖ అధికారి నారాయుడు అన్నారు. బుధవారం మండలంలోని గంగమ్మ పేట ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులంతా మరొక్కసారి రివిజన్ చేసుకొని మెరుగైన ఫలితాలను అందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ముస్తాబు కార్యక్రమం అమలు తీరును, పాఠశాల పరిసరాలను, బాత్రూమ్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ రాములమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. భాస్కరరావుతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నేరుగా ఈ క్రాఫ్‌ను నమోదు చేసుకోవచ్చు : ఏడి రత్నకుమారి



వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
రైతులు ఎవరికి వారే నేరుగా ఈ క్రాఫ్‌ను నమోదు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ ఏడి రత్నకుమారి అన్నారు. బుధవారం మండలంలోని తూడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏపిఏఐఎంఎస్ యాప్ రైతులు మొదట ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని అందులో రిజిస్ట్రేషన్ ఆధార్ నెంబరు ద్వారా పిన్ జనరేట్ చేసిన పిదప రైతులు స్వయంగా ఆప్షన్స్‌లోకి వెళ్లి తమ పంటను తామే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంట నమోదులో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా లేదా రాంగ్ క్రాబ్ బుకింగ్ జరిగినా సంబంధిత వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని ఆమె కోరారు. అంతేకాకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఏపీఎఫ్ఆర్ పెండింగ్ రైతులకు నమోదు సంఖ్య పొందవచ్చునని తెలిపారు. ఈ నమోదు సంఖ్య పొందడం అందరి రైతులకు తప్పనిసరి అని, గత సంవత్సరం చేయించుకొని రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని కలిసి నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, వివిఎ, లైవ్ స్టాక్ ఆఫీసర్ ప్రసాద్, తూడి పంచాయతీ సెక్రెటరీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కె.సుభాషిని, రైతులు తదితరులు పాల్గొన్నారు

## శాశ్వత ఉపాధ్యాయుడుని నియమించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
మండలంలోని మాసాహెబ్‌పేట పంచాయతీ, కమలనాభపురం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడును నియమించాలని సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, హేమసుందరరాజు కోరారు. ఇటీవల ఉపాధ్యాయుడు ఉద్యోగ విరామణ పొందటం వల్ల ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల మూడు రోజులు పాటు సీఆర్‌పీతో పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించామని ఎంఈవో 2 గోవిందరావు తెలిపారు. అయితే బుధవారం ఏ ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోవడం వల్ల విద్యార్థులే ఉపాధ్యాయులయ్యారు. ఈ విషయమై సర్పంచ్ ఎంఈవో 2తో సంప్రదించగా నరేంద్ర అనే ఉపాధ్యాయునికి పాఠశాలకు వెళ్లమని చెప్పామని ఆయన కూడా మంగళవారం వరకు సెలవులో ఉన్నాడని ఆరోగ్య సమస్య వలన పాఠశాలకు వెళ్లలేదని ఆ ఉపాధ్యాయుడు తన దష్టికి తీసుకువచ్చాడని అయితే బుధవారం సీఆర్‌పీకి పట్టుకొని 10 గంటలకు పాఠశాలకు వెళ్లటం జరిగిందన్నారు. ఈ సమస్యను విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఉదయం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.

## విద్యార్థుల్లో మార్పు తేవాలంటే ముస్తాబు చేయాల్సిందే



సీతంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
విద్యార్థుల్లో మార్పు తీసుకు రావాలంటే ముస్తాబు చేయాల్సిందేనని ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. బుధవారం ముత్యాలు గంగంపేట ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని టెన్త్ పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. జిసిడిఓ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలతో ప్రాణ భయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో కుక్కల వలన ప్రాణభయం ఉందని దంత గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు కళాశాల అధ్యాపకుడు చల్ల వెంకటరమణ తెలిపారు. కోటబొమ్మాళి నుంచి ద్విచక్రవాహనంపై నేను నా కుమార్తె వెళ్తుండగా వంశధార కాలువపై ఉన్న బ్రిడ్జి దాటిన తరువాత మలుపులో ఉన్న కుక్కలు నన్ను వెంబడించాయని ఎంతో స్పీడ్‌గా వెళినా అవికూడా అంతే స్పీడ్‌గా నా వెంట వచ్చాయని, మధ్యమధ్యలో కుక్కలను వారించినప్పటికీ ఫలితం లేకపోయిందని ప్రాణ భయంతో మెండపేట గ్రామం దాటిన తరువాత కుక్కల బారి నుంచి బయట పడ్డామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కురుడు సచివాలయంకు చెందిన సిబ్బంది చూసుకోవాలని ఆయన అన్నారు. కుక్కలు ఉన్న ప్రాంతంలో కోళ్ల ఫారం ఉండటం వలన కోళ్ల వ్యర్థాలు పార వేయటం వలన కుక్కలు అక్కడే ఉండటం, మనుషులను వెంబడించటం భయ భ్రాంతులకు కలుగజేస్తున్నాయి. సంబందిత సచివాలయ సిబ్బంది, వెటనరీ అసిస్టెంట్ ఈ విషయం గమనించాలని ఆయన కోరారు. స్పందించకపోతే ఎంపీడీవోకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు. పాకివలస గ్రామస్తులు కూడా సమస్య అక్కడే ఉందని ఉన్నతాధికారులు దష్టికి తీసుకు వెళతామని సంబంధిత కార్యదర్శి స్పందించాలని ఆయన కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



కొత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించి, నిలిపివేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని సిఐటియు కన్వీనర్ పనస రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు, పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ పలు డిమాండ్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌ల వల్ల పని గంటలు పెరిగి, కార్మికులకు రక్షణ కరువవుతోందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. గతంలో అమలైన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుస్తోందని, మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలతో కార్మికులను అణచి వేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12వ తేదీన భవన నిర్మాణ కార్మికులందరూ పనులు బంద్ చేసి, స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి కార్మికుడు భాగ స్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.సత్యం, ఎల్.వెంకటరావు, జి.సూర్యనారాయణ, ఎస్.కృష్ణ, డి.చిన్నారావు, జి.రాజు, టి.ప్రసాద్, పి.సూర్య నారాయణ, బి.రామారావు, డి.కృష్ణ ప్రసాద్, వి.ఆనంద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు కృషి చేయాలి

### నరసన్నపేట ఎంఈఓ ఉప్పాడ శాంతారావు



నరసన్నపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
నరసన్నపేట మండలం ఎంపియుపి స్కూల్ దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు విద్యార్థుల అకడమిక్ స్టాండర్డ్స్, సబ్జెక్టు వారీగా నోటు పుస్తకాలు ఉపాధ్యాయులు సరిదిద్దాలని, సెల్ఫ్ ఎస్సెస్మెంట్ పుస్తకాలను నరసన్నపేట మండల విద్యాధికారి ఉప్పాడ శాంతారావు పరిశీలించారు. అనంతరం పాఠశాల పర్యవేక్షణ, టిఏఆర్ఎల్, జిఎఫ్ఎల్ఎన్ నిర్వహణ, మధ్యాహ్న భోజన నిర్వహణ పరిశీలించి అందరికీ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలలో తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు ప్రవేశాలు పెంచే విధంగా కృషి చేయాలని అవసరమైతే గ్రామ పెద్దలు సహకారం, మండల విద్యాశాఖాధికారులు సహకారంతో విద్యార్థులు నమోదు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్లుకు మహర్దశ

### -రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. పొందూరు మండలంలోని తాడివలస గ్రామానికి 2 కోట్ల 85 లక్షలతో నిర్మించిన రహదారులను బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రహదారి మార్గాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడిన పలు గ్రామ ప్రజలకు ఇది ఒక చిరకాల స్వప్నం నెరవేరిన సందర్భంగా నిలిచిందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు, అత్యవసర అవసరాల సమయంలో ఎదురైన సమస్యలకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి భీష్మ, సర్పంచ్ తమ్మినేని మణెమ్మ, సీపాన శ్రీ రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం



పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్సార్ సీపీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం, కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.

# శ్రీకాకుళం వార్త



## ఆక్రమణ స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలి

### తహసీల్దార్, డిప్యూటీ ఎంపీడీఓలకు వెంకటేశ్వర కాలనీ యువకులు వినతి



రణస్థలం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
మండల కేంద్రం జేఆర్‌పురం వెంకటేశ్వర కాలనీ 16వ జాతీయ రహదారి అనుకొని సర్వేనెంబరు 4/3లో ప్రభుత్వ స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని కోరుతూ బుధవారం వెంకటేశ్వర కాలనీ యువకులు రణస్థలం తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్‌లకు వినతి పత్రాలు అందజేశారు. సర్వేనంబర్ 4/3లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని అధికారులకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రానికి కనీసం బస్ షెల్టర్ కూడా లేదని ఈ స్థలంలో బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ స్థలం ఆక్రమణపై సోమవారం వార్త ప్రధాన దినపత్రికలో ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారులు స్థలానికి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా తొలగించడం పాఠకులకు విదితమే.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
మండలం కొలిగాం గ్రామంలో వి.బి.జి నిధులు 40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఘగరాసుని అమ్మ వారి ఆలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజ చేసి అనంతరం రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజు, దక్కత ఢిల్లీరావు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు ఎల్.పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, పి.బాబ్జీ, బుద్ద మణి చంద్ర ప్రకాష్, సదానందరౌళో, శ్రీనివాస్ రౌలో, ఎస్ సహదేవ్, ఎం.సూర్యనారాయణ, బాసుదేవు రౌళో, ప్రకాష్ చంద్ర నాయక్, సూర్యనారాయణ, మాధవ, ప్రసాద్, యువరాజ్, రామారావు, డి.భాస్కర్, సారధి, నారాయణ, శేషగిరిరెడ్డి, లోహిదాస్, వి.ధర్మరాజు, బాలరాజు, మురళి, అప్పన్న, మోహన్, వెంకటరావు, కృష్ణ మండల, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం



ఆమదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ సొసైటీ ట్రాన్స్ ఫరేషన్ అధికారి చిగురుపల్లి వెంకటేష్(చిన్ను) అన్నారు. ఆమదాలవలస మండలం దూసి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌టి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు కోసం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ మోసాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇన్సూరెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు. ఎటిఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. బ్యాంకుల వద్ద ఇబ్బందులు పడకుండా సులువుగా నగదును ఏటీఎం ద్వారా డ్రా చేసుకోవచ్చునని తెలియజేశారు. ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కె.సంతోష్ కుమారి, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎ.హరినాథ్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన మఖరాంపురం జట్టు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
వెచ్చా జయంతి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం మకరాంపురం కవిటి జట్ల మధ్య మ్యాచ్ జరగగా ఉదయం కవిటి టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా నిర్ణీత 20 ఓవర్లకు గాను మఖరాంపురం జట్టు 203 పరుగులు చేయగా, మఖరాంపురం బ్యాట్స్‌మెన్ 55 పరుగులు చేశాడు. కవిటి బౌలర్ వెంకి 4 వికెట్లు తీసుకోగా అనంతరం కవిటి జట్టు 20 ఓవర్లకు గాను 139 పరుగులకు అలౌట్ అయ్యారు. కవిటి బ్యాట్స్‌మెన్ ప్రకాష్ 48 పరుగులతో ఔట్ కాగా మఖరాంపురం బౌలర్ చినరాజు 4 వికెట్లు తీసి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా చిన్నరాజు ఎన్నుకోబడ్డాడు. అంపైర్లుగా మున్నా, లోకు బెహరా వ్యవహరించారు. మ్యాచ్‌కి కేశవరావు బత్తిన కృష్ణయ్య, కాళ్ల దిలీప్ వ్యవహరించారు.

## వీరఘట్టం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా...

### రహదారులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
తన సొంత మండలమైన వీరఘట్టం పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని, ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రం వీరఘట్టంలోని అత్యంత అవసరమైన ఆర్ అండ్ బి బంగ్లాకు వెళ్లే రహదారి, అంబేద్కర్ జంక్షన్ నుండి కృష్ణ థియేటర్‌కి వెళ్లే రహదారి, కొట్టుగుమడకు వెళ్లే మూడు సీసీ రహదారులు డ్రైనేజ్‌లకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరూ, ఎన్నడూ చూడలేని విధంగా వీరఘట్టం పట్టణ రూపురేఖల్ని మారుస్తానని ఆయన చెబుతూ, ఇప్పటికే పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఆయన అన్నారు. భవిష్యత్తులో పట్టణంలోని రహదారులు లేని అన్ని వీధులకు సీసీ రహదారులు, డ్రైనేజీలు నిర్మించే విధంగా రూపకల్పన చేశామని ఆయన అన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కోసం నేడు ఒక కోటి 45 లక్షల రూపాయలు నిధులను వెచ్చిస్తూ ఈ రహదారులు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మూడు రహదారులు ప్రజలకు ఎంతో అత్యవసరమని ఎన్నో ఏళ్ళు నుండి ఈ రహదారులు గోతుల మయమై పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ఇదే విషయాన్ని సంబంధిత నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. దీన్ని గుర్తించి భారీగా నిధులను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ముందుగా కూటమి నాయకులు ఎమ్మెల్యే జయకృష్ణకు ఘన స్వాగతం పలికారు. ప్రజలు కూడా తమ కష్టాలు ఎమ్మెల్యే ద్వారా తీరుతున్నాయని గుర్తించి వారు కూడా శంకుస్థాపన కార్యక్రమానికి స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చారు. మాజీ ఏఎంసి చైర్మన్ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, స్థానిక నాయకులు జంపు శేఖర్, సీనియర్ తెలుగుదేశం నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, కూటమి నాయకులు మత్స వెంకటరమణ,వారాడ పారినాయుడు, జనసేన జానీ, చుక్క శ్రీనివాసరావు, అచ్యుతరావు పాల్గొన్నారు.

## గ్రూప్-2 విజేతకు ఘన సన్మానం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల లో విజయం సాధించి ఏఎస్ఓగా ఎంపికైన కొండల రమేష్ (కొండపేట) విద్యాభ్యాసం చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటబొమ్మాళిలో మంగళవారం ఘనంగా సన్మానించారు. 2014- 2016 విద్యాసంవత్సరాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటబొమ్మాళిలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి అయిన కొండల రమేష్ సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమేనని తెలిపారు. రమేష్ విజయం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

